www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 146 | బుధవారం 17, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం



- భారీ పెట్టుబడుల లక్ష్యంగానే ఈ టూర్
- ప్రజల హెల్త్ డేటా రూపొందించే అంశంపై చర్చ
- ప్రవాసీ తెలంగాణ ప్రముఖులతో రేవంత్ టీం చర్చలు
- పలువురు ప్రముఖులతో సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

వివరాలు 2లో..



ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో చేపట్టిన క్యాంపెయిన్‌ను ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా ప్రారంభించింది. సోమవారం దావోస్ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నాలు మొదలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఫైళ్ల మాయం

### కేసును ఎసిబికి అప్పగించిన ప్రభుత్వం

నాంపల్లిలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కీలకమైన ఫైల్స్ మాయమైన ఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. అంతేకాకుండా గొర్రెల పంపిణీలో జరిగిన అక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ రెండు కేసులును ఏసీబీకి బదిలీ చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. గొర్రెల పంపిణీ నగదు బదిలీల్లో ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని తేలింది.

వార్త 2లో



## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పరిస్థితిపై నివేదిక ఇవ్వండి: మంత్రి తుమ్మల

వార్త 2లో

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోండి

### సంక్షోభ వార్తలపై కెటిఆర్ స్పందన



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై వస్తున్న సంక్షోభ వార్తలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లకుండా గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే, కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల్లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఎంతో నైపుణ్యం కలిగిన పవర్లూమ్ నేతన్నలు, అభివృద్ధి చెందడమే కాకుండా తమ కార్యకలాపాలను విస్తరించారన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సహకారమే ఇందుకు ప్రధాన కారణమని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పవర్లూమ్ వస్త్ర పరిశ్రమకు అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఈ పరిశ్రమ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సహకారం ఉంటే తమిళనాడులో ఉన్న తిరుపూర్ వస్త్ర పరిశ్రమతో సమానంగా పోటీ పడగలిగే అవకాశాలు ఈ రంగానికి ఉన్నాయన్నారు.

## ఎపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల

- నియామకపు ఉత్తర్వులు జారీ
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ
- ఆహ్వానితుడిగా రుద్రరాజు



వార్త 2లో

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ప్రధాని



**అనంతపురం, అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్రమోదీ ఏపీ పర్యటనలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. ప్రధాని మోదీ ఎయిర్ పోర్ట్ నుంచి లేపాక్షి ఆలయానికి వెళ్లారు. అక్కడ వీరభద్రస్వామికి ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయంగా స్వామి వారికి హారతి ఇచ్చిన ప్రధాని మోదీ.. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీరామ్ జైరామ్ అంటూ భజన పాటలు సైతం భక్తి భావంతో పాడారు. ఈ సందర్భంగా లేపాక్షి ఆలయ విశిష్టతను అర్చకులు ప్రధాని మోదీకి వివరించారు. ఆలయం ప్రాంగణంలో సీతారాముల విశేషాలను తెలిపేలా తోలుబొమ్మలాటల రూపంలో రామాయణంను ప్రదర్శించారు. లేపాక్షి సందర్శన అనంతరం గోరంట్ల మండలం పాల సముద్రం దగ్గర కొత్తగా నిర్మించిన నాసిన్ కేంద్రం లో నిర్మించిన క్యాంపస్ భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో జిల్లాలో మొత్తం ఆరు హెలిప్యాడ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఐదు వేల మందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.



## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు..

దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. తీవ్రమైన చల్ల గాలులతో ప్రజలు వణికిపోతున్నారు. పొగమంచు కారణంగా విజిబిలిటీ తక్కువగా ఉంది. పలు రైళ్ల రాకపోకలు ఆలస్యంగా కొనసాగుతున్నాయి. విమాన సర్వీసులకు కూడా అంతరాయం కలిగింది. ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాలు నిలిచిపోయాయి.

2 లో..

## తెలంగాణ ఏర్పాటులో జైపాల్‌రెడ్డిది కీలకభూమిక

### నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద కాంగ్రెస్ నేతల నివాళి



వార్త 2లో

## "మిర్యాల"ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వార్త 8లో



## మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య

### అందుకే హాజరు కావడం లేదన్న రాహుల్

నాగాలాండ్‌కు చేరుకున్న న్యాయ యాత్ర

2లో

వివరాలు 2లో..





## కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా అభ్యర్థుల ఖరారు

### అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్‌లకు ఛాన్స్

# ఎపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల

### నియామకపు ఉత్తర్వులు జారీ

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వానితుడిగా రుద్రరాజు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిలను కాంగ్రెస్ హై కమాండ్ నియమించింది. కాంగ్రెస్ అధిష్టానం ఓ ప్రకటనలో ఈ విషయం తెలిపింది. పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు ఒకరోజు ముందే పదవీకి రాజీనామా సంగతి తెలిసిందే. గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియామించింది. షర్మిల పార్టీలో చేరే సమయంలోనే పదవీ వీడేందుకు సిద్దమని రుద్రరాజు ప్రకటించారు. షర్మిల ఇటీవల తన పార్టీ వైఎస్ఆర్ టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశార. 2, 3 నెలల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే బాధ్యతలను షర్మిలకు హైకమాండ్ అప్పగించింది. తెలంగాణలో పార్టీ ఏర్పాటు చేసి పాదయాత్ర చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పాలేరు నుంచి బరిలోకి దిగాలని అనుకున్నారు. వివిధ కారణాలతో అక్కడి నుంచి పోటీ చేయడం వీలు పడలేదు. కాంగ్రెస్ పెద్దలను కలువగా ఏపీ కాంగ్రెస్ బాధ్యతల గురించి అప్పడే చెప్పారని ఊహాగానాలు వచ్చాయి. షర్మిల తన పార్టీని విలీనం చేయడంలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలకపాత్ర పోషించారు. ఏపీలో ఒక్క అసెంబ్లీ, పార్లమెంట్ సీటు కాంగ్రెస్ పార్టీకి లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఆ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ కరవైంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రెడ్డిని నియమించడం ద్వారా లబ్ది పొందాలని చూస్తోంది. ఈ మేరకు కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొనానారు. ఏపీ పీసీసీ చీఫ్ గా ఉన్న గిడుగు రుద్రరాజు సోమవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మల్లికార్జున ఖర్గేకు అందజేశారు. అయితే, గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. గిడుగు రుద్రరాజు ఏపీ అధ్యక్షుడిగా అందించిన సేవలను అభినందిస్తూ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఫైళ్ల మాయం

### కేసును ఎసిబికి అప్పగించిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నాంపల్లిలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కీలకమైన ఫైల్స్ మాయమైన ఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. అంతేకాకుండా గొర్రెల పంపిణీలో జరిగిన అక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ రెండు కేసులును ఏసీబీకి బదిలీ చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. గొర్రెల పంపిణీ నగదు బదిలీల్లో ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని తేలింది. దీంతో గచ్చిబౌలిలోని అధికారులపై కేసు నమోదైంది. పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైల్స్ మాయంపై కూడా కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా వాటని ఏసీబీకి బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు కాగానే పలుచోట్ల ఫైళ్లు మాయం దగ్ధం కావడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ మాసబ్ ట్యాంక్ లోని పశు సంవర్ధక శాఖ ఆఫీసులోకి అక్రమంగా ప్రవేశించి, సిబ్బంది సహాయంతో బీరువాలో ఉన్న ÷ళ్లను చింపివేసి, కొన్ని ముఖ్యమైన ÷ల్స్?ను తన కారులో తీసుకెళ్లాడు. ఈమేరకు వాచ్‌మెన్ మందాల లక్ష్మయ్య ఫిర్యాదుతో పోలీసులు కల్యాణ్, ఆపరేటర్ మోహన్ ఎలిజ, వెంకటేశ్, ప్రశాంత్‌లపై కేసు నమోదు చేశారు. ఇక గొర్రెల పంపిణీ వ్యవహారంలో కూడా కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ పథకంలో బీఆర్ఎస్ పెద్ద ఎత్తున నిధులను మళ్లించినట్లుగా గుర్తించింది. దీంతో పలువురు అధికారులపై కేసులు నమోదు కాగా తాజాగా ఈ కేసులను ఏసీబీక బదిలీ చేస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పరిస్థితిపై నివేదిక ఇవ్వండి: మంత్రి తుమ్మల

**సిరిసిల్ల,అక్షిత ప్రతినిధి :**

సంక్షోభం కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమలను మూసివేయాలని యాజమాన్యాలు నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. పరిశ్రమలను మూసివేయడానికి కారణాలు తెలుసుకొని ప్రభుత్వం తరఫున సహాయాన్ని అందించాలని సంబంధిత శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని చేనేత శాఖ కమిషనర్ అలుగు వర్షిణిని ఆదేశించారు. దేశవ్యాప్తంగా టెక్స్‌టైల్ రంగంలో నెలకొన్న సంక్షోభం, కొత్త ఆర్డర్లు రాకపోవడంతో మూసివేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గతంలో ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదని.. అందుకే పెట్టుబడి పెట్టి ఉత్పత్తి కొనసాగించలేకపోతున్నామని పలువురు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు..

## విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

దేశ రాజధాని ఢిల్లీని దట్టమైన పొగమంచు కమ్మేసింది. తీవ్రమైన చల్ల గాలులతో ప్రజలు వణికిపోతున్నారు. పొగమంచు కారణంగా విజిబిలిటీ తక్కువగా ఉంది. పలు రైళ్ల రాకపోకలు ఆలస్యంగా కొనసాగుతున్నాయి. విమాన సర్వీసులకు కూడా అంతరాయం కలిగింది. ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాలు నిలిచిపోయాయి. 30 విమానాలు ఆలస్యంగా బయల్దేరనున్నాయి. 17 విమానాలు రద్దు అయ్యాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక రైల్వే స్టేషన్లలోనూ ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, చండీగఢ్, పంజాబ్‌లలో దట్టమైన పొగమంచు కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, ఉత్తర భారతదేశం అంతటా తీవ్రమైన చలి ఉంటుందని తెలిపింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్‌లో 3.3 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. లోధి రోడ్‌లో 3.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

### భారీ పెట్టుబడుల లక్ష్యంగానే ఈ టూర్

### ప్రజల హెల్త్ డేటా రూపొందించే అంశంపై చర్చ

### ప్రవాసీ తెలంగాణ ప్రముఖులతో రేవంత్ టీం చర్చలు

### పలువురు ప్రముఖులతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో చేపట్టిన క్యాంపెయిన్‌ను ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా ప్రారంభించింది. సోమవారం దావోస్ చేరుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నాలు మొదలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. అధికారులు కూడా పర్యటనలో భాగమయ్యారు. అంతా కలిసి ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. దావోస్ చేరుకున్న వెంటనే రేవంత్ బృందం ఇథియోఫియా డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెమెక్ హసెంటోతో సమావేసమైంది. పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంచుకున్న రూట్ మ్యాప్ ఆయనతో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్రెసిడెంట్ బోర్గ్‌బ్రెండేతో కూడా సమావేశమయ్యారు. ఇతర ప్రముఖులతో కూడా భేటీ అయ్యారు. తెలంగాణ ఏర్పడిన కొత్త ప్రభుత్వ ఆలోచనలు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం సృష్టించడంలో చేపట్టబోయే కార్యక్రమాలు వివరించారు. స్విట్జర్లాండ్‌లోని జూరిచ్ విమానాశ్రయంలోనే ప్రవాసీ తెలంగాణ ప్రముఖులతో రేవంత్ టీం చర్చలు జరిపింది. సమ్మిళిత, సంతులిత అభివృద్ధి ద్వారా ప్రజలందరి పురోగతి కోసం నవ తెలంగాణ నిర్మాణంలో భాగమయ్యేందుకు వారంతా మొగ్గు చూపారని సిఎం రేవంత్ తెలిపారు. తెలంగాణలో ఉన్న వనరులు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించనున్నారు. భారీ పెట్టుబడుల లక్ష్యంగానే ఈ టూర్ ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. దావోస్‌లో మూడు రోజుల పాటు 54వ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు జరగనుంది. దావోస్ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారు. పారిశ్రామిక పెట్టుబడులే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగుతోంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రెసిడెంట్ బ్రెండి బోర్గ్, ఇథియోఫియా డిప్యూటీ పీఎం మేకొనెన్‌తో రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, నైపుణ్యం పెంచే అంశాలపై మాట్లాడారు. దావోస్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితో ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడుల ప్రోత్సహ ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, అజిత్ రెడ్డి ఉన్నారు.వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి బృందం చర్చించి, ఒప్పందాలపై సంతకాలు చేయనుంది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరుతుంది. నొవర్టిస్, మెడ్ ట్రానిక్స్, ఆస్ట్రాజెనిక్, గూగుల్, ఉబెర్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్డీసీ, యూపీఎల్ కంపెనీ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కలుస్తారు. మన దేశానికి చెందిన టాటా, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ, గోద్రెజ్, ఎయిర్ టెల్, బజాజ్, సీఐఐ; నాస్కం వ్యాపార ప్రతినిధులతో ఈ రోజు, రేపు సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారు. వైద్యారోగ్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి ప్రజల హెల్త్ డేటా రూపొందించే అంశంపై చర్చ జరగనుంది. ఈ చర్చా గోష్టిలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు యురోపియన్ కమిషన్ ఆరోగ్య ఆహార కమిషనర్, జెనీవా వరల్డ్ ఎకనామిక్ ఫోరం సెంటర్ ఫర్ హెల్త్ అధినేత, ఆక్సియోస్ చీఫ్ ఎడిటర్, రువాండ ఐటీ మంత్రి, మయో క్లినిక్ సీఈవో, టకేడా ఫార్మా కంపెనీ సీఈవో పాల్గొంటారు.

# తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డిది కీలకభూమిక

### నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద కాంగ్రెస్ నేతల నివాళి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ఏర్పాటుకు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీని ఒప్పించడంలో కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నెక్లెస్‌రోడ్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద జైపాల్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి కోమటిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తెలంగాణ తప్పకుండా వస్తుందని.. ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని నాయకులు, ఉద్యమకారులకు జైపాల్‌రెడ్డి చెప్పేవారు. హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం కాబోదని భరోసా ఇచ్చారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ ప్రతిపక్షాలు వేలెత్తి చూపకుండా పనిచేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టే విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. దివంగత నేత జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని స్ఫూర్తి స్థల్‌లో పలువురు నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ రావడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఆకాక్షించిన తెలంగాణను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. జైపాల్ రెడ్డి పేరు మీద కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు చేస్తామన్నారు. తెలంగాణ చరిత్రలో ఆయన పేరు నిలిచిపోతుందన్నారు. హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ వచ్చిందంటే జైపాల్ రెడ్డి కృషి ఫలితమే అని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డి ఉత్తమ లోక్‌సభ సభ్యుడిగా పేరుపొందారన్నారు. ఆయన లేక పోవడం తెలంగాణ రాష్ట్రానికే కాదు.. యావత్ దేశానికి లోటన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసి పార్లమెంట్‌లో బిల్లును పాస్ ఘనత ఆయనది అని అన్నారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డి స్టూడెంట్ లీడర్ నుంచి అంచలంచలుగా ఎదిగారన్నారు. జనతా పార్టీలో జైపాల్ రెడ్డి కొనసాగించినప్పుడు ఇక్కడ ఆయన చెదురని ముద్ర వేసుకున్నారన్నారు. తెలంగాణ బిల్లు పాస్ కావడానికి పార్లమెంట్‌లో జైపాల్ రెడ్డి చేసిన కృషి యావత్ తెలంగాణ ప్రజలు మరువరన్నారు. కాంగ్రెస్ పెద్దలను ఒప్పించి మెప్పించి బిల్లు పాస్ చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దశలో నడుస్తుందని కోరుతున్నా మని చెప్పుకొచ్చారు.

# మోడీ రాజకీయ కార్యక్రమంగా అయోధ్య

### అందుకే హాజరు కావడం లేదన్న రాహుల్

### నాగాలాంట్ చేరుకున్న న్యాయయాత్ర

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**



రామ మందిర శంకుస్థాపన కార్యక్రమాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ సొంత పంక్షన్ లాగా నిర్వహిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది ప్రధాని మోదీ చుట్టూ తిరిగే ఓ రాజకీయ కార్యక్రమం అని తాము భావిస్తున్నామని చెప్పారు. అందువల్లే తాము ఈ కార్యక్రమానికి హాజరు కావడం లేదని తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా నాగాలాండ్ లో రాహుల్ పర్యటించారు. జనవరి 22న జరగనున్న రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరుకాకపోవడంపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర నాగాలాండ్‌కు చేరుకుంది. నాగాలాండ్ రాజధాని కోహిమాలో యాత్ర చేపట్టారు. రామమందిరం ప్రారంభోత్సవంపై ఆయన తొలిసారి స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రాజకీయ కార్యక్రమం అని , బీజేపీ-ఆర్ఎస్ఎస్ కలిసి చేస్తున్న ఫంక్షన్‌కు తాము అందుకే వెళ్లడం లేదన్నారు రాహుల్. తమకు అన్ని మతాలు సమానమేనని స్పష్టం చేశారు. హిందూ మతపెద్దలు కూడా ఈ కార్యక్రమానికి వెళ్లడం లేదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అయోధ్యలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ప్రధాని నరేంద్ర మోదీ రాజకీయ కార్యక్రమంగా మార్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్‌లోని కోహిమాలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించిన కార్యక్రమానికి సంబంధించి హిందూ మతానికి చెందిన ముఖ్యమైన వ్యక్తులు కూడా ప్రశ్నలు లేవనెత్తారని అన్నారు. ఈ కార్యక్రమం ఎన్నికలకు సంబంధించినదిగా మారింది. అటువంటి పరిస్థితిలో, కాంగ్రెస్ అధ్యక్షుడు వెళ్ళకూడదని నిర్ణయించు కున్నారు. మేము అన్ని మతాలను గౌరవిస్తాము. అయితే మా పార్టీ, కూటమి నుంచి వెళ్లాలనుకునే వారు అక్కడికి వెళ్లవచ్చు అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అయోధ్యకు వెళ్లబోనని సైగల ద్వారా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం అయోధ్య న్యాయ యాత్ర మార్గంలో లేదు. బీజేపీని ఎదుర్కోవడానికి భారత కూటమి పూర్తిగా సిద్ధంగా ఉందని రాహుల్ గాంధీ ప్రకటించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అనేది భావజాల ప్రయాణం. భారత కూటమి ఎన్నికల్లో బాగా పోరాడి విజయం సాధిస్తుందన్నారు. న్యాయ యాత్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం, కుల గణన వంటి అనేక సమస్యలను పరిష్కార మార్గంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో భారత కూటమి పొత్తుపై స్పందించిన రాహుల్.. 'మేము బెంగాల్‌లోని మా మిత్రపక్షాలతో చర్చిస్తున్నాము, ప్రస్తుతం సీట్ల పంపకంపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో ఎటువంటి చిక్కు లేదు. అయితే, కొన్ని రాష్ట్రాల్లో సమస్య ఉందని ఆయన అంగీకరించారు. హింస జరిగిన తర్వాత కూడా ప్రధాని మోదీ ఈశాన్య ప్రాంతంలోని మణిపూర్‌కు వెళ్ళకపోవడంపై రాహుల్ తప్పుబట్టారు. నాగాలాండ్‌కు ఇచ్చిన హామీ కూడా నెరవేరలేద న్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా అభ్యర్థుల ఖరారు

### అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్‌లకు ఛాన్స్

### సమాచారం ఇచ్చి నామినేషన్లకు సిద్ధం కావాలన్న అధిష్టానం

**హైదరాబాద్,**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. అద్దంకి దయాకర్, బల్మూరు వెంకట్ పేర్లను ఖరారు చేస్తూ వారికి సమాచారం ఇచ్చింది. వీటితో పాటు గవర్నర్ కోటాలో కూడా ఇద్దరి పేర్లను కరారు చేసినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ భర్తీ చేయాల్సిన నాలాగు ఎమ్మెల్సీ సీట్లకు అభ్యర్థుల్ని ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటాలో అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్.. పేర్లను ఖరారు చేయగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ పేర్లను కాంగ్రెస్ ఫైనల్ చేసినట్లుగా తెలుస్తోంది. గురువారమే నామినేషన్లకు చివరి తేదీ ఉంది. ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సంబంధించి గడువు ముగుస్తుంది. అనేక రకాల ఈక్వేషన్లు, అనేక రకాల వ్యక్తులను పరిగణలోకి తీసుకున్న తర్వాత అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఈ రెండు స్థానాలు పోటీ లేకుండా కాంగ్రెస్ ఖాతాలోనే పడే అవకాశాలు ఉన్నాయి. అదే విధంగా గవర్నర్ కోటాకు సంబంధించి కోదండరామ్, జావెద్ అలీ ఖాన్ కొడుకు అమీర్ అలీ ఖాన్ పేర్లను ఖరారు చేశారు. సియాసత్ పత్రిక సంపాదకుడు జాహెద్ అలీ ఖాన్ కుమారుడు అమీర్ అలీ ఖాన్. జాహెద్ అలీ ఖాన్‌కే చాన్స్ ఇవ్వాలనుకున్నా ఆయన రాజకీయ పదవులకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని ఈ నలుగురి ఎంపిక చేశారు. అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ తమ ఎమ్మెల్యే సీట్లను త్యాగం చేశారు. అసెంబ్లీ కోఆర్డినేటర్ గా ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో బల్మూరి వెంకట్ హుజూరాబాద్ ఉప ఎన్నిక నుంచి పోటీ చేశారు. తక్కువ ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత పార్టీ ప్రయోజనాల దృష్ట్యా పోటీ నుంచి తప్పుకోవాలని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ ఇద్దరూ పోటీ నుంచి తప్పుకున్నారు. బల్మూరి వెంకట్ విద్యార్థి ఉద్యమం నుంచి ఉన్నారు. అనేక ఉద్యమాలు చేశారు. ఎన్ ఎస్ యూఐ తరపున అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపించారు. టీఎస్ పీఎస్ సీలో పేపర్ లీక్, ఇతర అక్రమాలకు సంబంధించి గట్టిగా పోరాటం చేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. పార్టీ కోసం కష్టపడి పని చేశారు, జైలుకి కూడా వెళ్లారు.ఇక, అద్దంకి దయాకర్ పార్టీ వాయిస్ ను అనేక వేదికలపై బలంగా వినిపించారు.కోదండరామ్‌కు కాంగ్రెస్ హైకమాండ్ ముందుగానే హామీ ఇచ్చింది. ఆ ప్రకారం ఇప్పుడు ఆయనను ఎమ్మెల్సీ చేస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి కూడా ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనకు వెళ్లే ముందు రేవంత్ రెడ్డి మొత్తం జాబితాపై కసరత్తు చేసి వెళ్లారు. ఈనెల 29న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. సంఖ్యాబలం పరంగా చూస్తే కాంగ్రెస్‌కు ఒక ఎమ్మెల్సీ, బీఆర్ఎస్‌కు ఇంకో ఎమ్మెల్సీ వస్తుంది. కానీ, ఎన్నికలసంఘం ఈ రెండు స్థానాలకు వేర్వేరుగా నోటిఫికేషన్లు, వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో కాంగ్రెస్ పార్టీకే రెండు ఎమ్మెల్సీ స్థానాలు దక్కనున్నాయి.

# అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా డబుల్ బెడ్రూం ఇండ్లు

### భద్రత లేకపోవడం మందు బాబులకు, వ్యభిచారులకు నిలయం
### మాయం ఐతున్న సామగ్రి ఇప్పుడికైన ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బారి నష్టాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లు స్థానికంగా నివాసం ఉండే ప్రజలకు భయాందోళనలకు గురిచేస్తున్నాయి వరంగల్ నగరంలోని 12వ డివిజన్ దేశాయిపేటలో జర్నలిస్టుల కొరకై 12 కోట్ల 60 లక్షల వ్యయంతో నిర్మించినటువంటి 200 లు రెండు పడక గదుల ఇండ్లు లబ్ధి దారులకు అందించక పోవడం వలన అసాంఘిక కార్యకాలపులకు నిలయంగా మారినై వ్యభిచారులకు కూడా నిలయంగా మారి లక్ష్మీ మెగా టౌన్షిప్ నందూరి ప్రసాదరావు నగర్ లలో నివాసం ఉండేటువంటి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇండ్లు నిర్మాణం పూర్తయి ఆరు నెలలు గడిచినప్పటికీ అందులో ఎవరికి ఇండ్లు కేటాయించకపోవడం అప్పటి పురపాలక ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జిల్లా అధికారులు స్థానిక శాసనసభ్యులు జర్నలిస్టుల సమక్షంలో ఇండ్లు ప్రారంభం చేసినప్పటికీ ఎవరికీ కూడా ఇండ్లు ఇవ్వకపోవడం ఆ తదుపరి ఎన్నికల నియమావళి అమల్లోకి రావడం వలన ఈ మూడు నెలల వ్యవధిలో పోకిరి యువత డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి చేరి అసాంఘిక కార్యక్రమాలు మద్యం సేవించడం పేకాట ఆడడం అమ్మాయిల తో రాసలీలలు ఆడుతుండడం ఏ క్షణాన ఏమౌతుందోనని భయాందోళనలో





స్థానిక ప్రజలు ఇక్కడ ఉండే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఏ విధమైన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్ల తాళాలు పగలగొట్టి నీటికోటి సమయ్ ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంకుల పై మూతలు పూర్తిగా ధ్వంసం చేసి పైప్లైన్ మొత్తము చెల్లాచెదురు చేయడమే గాక తాళం వేసి ఉన్న ఇండ్ల తాళాలు పగలగొట్టి తాళాలు తీసి ఉన్న ఇండ్ల కిటికీలు తలుపులు పగలగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారు ఈ విషయమై కొంతమంది జర్నలిస్టులు స్థానిక శాసనసభ్యులైన మంత్రివర్యుల దృష్టికి తీసుకుపోయినట్లు సమాచారం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులైన మంత్రివర్యులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారుల కోసం నిర్మించినటువంటి ఇండ్లను వారికి రాజకీయాలకతీతంగా వర్కింగ్ జర్నలిస్టులకు యూనియన్ లతో సంబంధం లేకుండా అప్పజెప్పాలని తద్వారా స్థానికంగా ఉండే ప్రజలకు భయాందోళనలనుండి అసాంఘిక కార్యకలాపాలు తగ్గి లబ్ధిదారులకు న్యాయం జరిగే అవకాశాలు ఉంటాయని అనేక ఏండ్లుగా ఎదురు చూస్తున్న వారికి న్యాయం జరిగి భవిష్యత్తులో సమాజ హితం కోసం పాటు పడే అవకాశాలు ఉంటాయని స్థానికులు కోరుకుంటున్నారు. లేదంటే ఎటువంటి భద్రత లేని ఈ ఖాళీ ఇండ్లలో అనేక ప్రమాదాలు ప్రాణ నష్టం అసాంఘిక కార్యకాపాలకు నిలయంగా మారి ప్రభుత్వాలకు సవాలుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. వివాదాలు ఏ రకంగా ఉన్న వాటిని రెండు ప్రక్కల న్యాయం జరిగేలా సమన్వయం చేయవలిసిన బాధ్యత పాలకులు తీసుకుని అందరికీ న్యాయం చేయాలని కోర్టు



వివాదాలు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయింపు లో రెవెన్యూ, అదికారులు ఇచ్చిన వివరాల ఆధారంగా గత ప్రభుత్వం చేసిన తాత్సారం వళ్ళ జరిగిన నష్టాలను అధిగమించి ప్రస్తుత ప్రభుత్వ అదికారులు మంత్రి వర్యులు చర్యలు తీసుకుని లబ్ధి దారులకు న్యాయం చేసే బరోసా త్వరితగతిన చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. అప్పడి వరకు పోలీస్ పెట్రోలింగ్ తో పాటు వాచ్ మెన్ ను కూడా స్థానిక గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ నుండి ఏర్పాటు చేస్తే రక్షణగా ఉంటుంది స్థానికులు కోరుకుంటున్నారు.

## ఘనంగా కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కేంద్రం మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి జమిరోద్దిన్, మాజీ సర్పంచ్ అకవరపు మధుబాబు, గొదాసు పృధ్వీరాజ్, ఎండి అక్రం, ఎండి నాసర్, కునురు కృష్ణ, ఎర్ర శేఖర్, కేశవదాసు వెంకటేష్, బర్ల స్వామి, లవణం సాయి, మెటే క్రాంతి, నోముల ప్రవీణ్, ఎటేల్లి పరమేష్, చెరుకు మహేష్, అజార్, రిజ్వాన్, గురుకు శివ, వీరమల్ల శ్రీనివాస్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూస బాలకిషన్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన పల్లపు దేవేందర్ ఇటీవల అకాల మరణం చెందారు మృతిని కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్, టెలికాం బోర్డు డైరెక్టర్ గర్ధాస్ సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు సింగనబోయిన గణేష్, పెద్దగోని వెంకటేశం, పబ్బు మచెందర్, మందడి గోపాల్ రెడ్డి, పలుగుల మల్లేష్, ఉల్లే కృష్ణ, పుట్టల నరసింహ, పగుడా భారత్, నరేష్, సాయి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకంటి నర్సింహా కు బిఎస్పి ఘన నివాళి





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి నర్సింహ అనారోగ్యంతో తుదిశ్వాశ విడిచారు. వారి బౌతికయానికి బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, మండల ఉపాధక్షులు గుని రాజు, గిరి, గ్రామ, మండల బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మ్యాన్ హోల్ ఘటన పై విచారణ చేపడతాం... బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర




**వరంగల్ , అక్షిత బ్యూరో:**

పబ్లిక్ హెల్త్ విభాగంచే అమృత్ (మిషన్ భగీరథ క్రింద) నిర్వహణ. నిర్మాణ పనులు చేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని పబ్లిక్ హెల్త్ ను కోరిన బల్దియా. మ్యాన్ హోల్ ఘటన పై సమగ్ర విచారణ నిర్వహించనున్నట్లు బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ఆదివారం కీర్తినగర్ రహదారి మ్యాన్ హొూల్ లో పడి వ్యక్తి మరణించడం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేసిన ఎస్ ఈ, కమీషనర్ ఆదేశం మేరకు మ్యాన్ హొూల్ ఘటన( మరణం ) పై సమగ్ర దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అమృత్ పథకం కింద పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా మిషన్ భగీరథ పథకం లో భాగం గా బల్దియా పరిధిలోని 66 డివిజన్ ల వ్యాప్తంగాపైపు లైన్లు, రిజర్వాయర్ ల నిర్మాణం చేపట్టడం తో పాటు వాల్వ్ ఛాంబర్ ల మీద (మ్యాన్ హొూల్స్)మూతలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్ల పై పైపులైన్లు వేయడం, నిర్మాణ పనులు చేపట్టే క్రమం లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా, ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా సమర్థవంతంగా నిర్వహించుటకు ముందస్తుగా జాగత్రలు పాటిస్తూ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని జిడబ్ల్యూఎంసీ ద్వారా ప్రజారోగ్య విభాగానికి కోరడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్ ఈ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఉల్లెంగల ట్రస్ట్ వారి ఆర్థిక సాయం

చేర్యాల, జనవరి 16 అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన కళ్యాణం పరిషరాములు మరియు కాశ గుడిసెల గ్రామంలోని మహ్మద్ సాయి బేల్లి ఆరోగ్య సమస్యలతో చనిపోవడం జరిగింది. ఈ రెండు కుటుంబాలను ఉల్లెంగల ట్రస్ట్ చైర్మన్ పద్మ ఏకానందం పరామర్శించి, ఈ కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాశ గుడిసెల గ్రామ సర్పంచ్ షేక్ సమీర్, ఏఎంసి డైరెక్టర్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు తాటికొండ సదానందం, రజక నియోజకవర్గ ఇన్చార్జ్ పోరండ్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు కలువాల రాజిరెడ్డి, శనిగరం లక్ష్మణ్, కొంక వెంకటేశ్వర్లు, మరియు తాటికొండ సుభాష్, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

### జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రతీ విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినట్లయితే తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించవచ్చని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన రాంపాటి నాగేందర్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరెట్ పొందిన సందర్భంగా వారిని జనయేత్రి కార్యాలయం లో శాలువ, జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీన ప్రాంతానికి చెందిన నాగేంధర్ అరకొర వసతులతో చదువుకుంటూ, ఉన్నత లక్ష్యాన్ని ఏర్పర్చుకొని దాని కొరకు ఎంతో ఇష్టం తో చదిపి దాక్టరెట్ పొందడం అభినందనీయం అని, ఈ విజయం ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శం కావాలని, తమ ఫౌండేషన్ కూడా విద్య, వైద్యం పట్ల ఎక్కువ దృష్టి పెట్టాలన్న లక్ష్యం తో ఏర్పాటు అయిందని రానున్న రోజుల్లో ఆ దిశగా ఎక్కువ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత నాగేంధర్ మాట్లాడుతూ విద్య, వైద్యం వంటివి ప్రజలకు అత్యంత అవసరం అయిన ప్రాధమ్యాలు అని వాటిని ఫౌండేషన్ ఎంపిక చేసుకొని సేవా కార్యక్రమాలు చెప్పట్టటం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజుద్దీన్, పోగుల సందీప్, యాదగిరి, అమరయ్య, ప్రవీణ్, శ్రీనివాసరెడ్డి, పాపయ్య, షాహిర్, చరణ్ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

### వాలీబాల్ పోటీలను ప్రారంభించిన వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**


రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కీర్తి శేషులు నోముల ఇస్తారి జ్ఞాపకార్థం గ్రామ 6వ వార్డు సభ్యులు నోముల ధనమ్మ యాదగిరి సహకారంతో నిర్వహిస్తున్న గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలలో భాగంగా మంగళవారం వాలీబాల్ పోటీలను వారి కుటుంబ సభ్యులు వార్డు సభ్యులతో కలిసి రామన్నపేట మండల వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు యువతలో మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడతాయని గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి క్రీడలు దోహదపడుతాయని ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన శిక్షణలు ఇచ్చి, బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్లమల్ల గోవర్ధన్, సుర్వి సతీష్, గ్రామయువకులు చిప్పలపల్లి రామచంద్రం, సుర్వి రమేష్, ఆవుల శ్రీదర్, జెట్టి శివ ప్రసాద్, సుర్వి శివ, నోముల తరుణ్, గణేష్, బత్తిని ఉపేందర్, ఆవుల మల్లేష్, దాసరి శ్రవణ్, నాగటి మహేష్, చినపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



సంపాదకీయం...

# విదేశీ విద్యకు మొండిచెయ్యి

దళితులు, బీసీలు, మైనారిటీలతో పాటు అగ్రవర్ణాలకు చెందిన నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం విదేశీ విద్య, స్వయం ఉపాధి తదితర పథకాలు ప్రవేశపెట్టి, ఆయా వర్గాలను ఆదుకొన్నది. ఈ 75 ఏండ్లలో రాష్ట్రంలో గానీ, కేంద్రంలో గానీ ఏ ప్రభుత్వం కూడా అగ్రవర్ణ పేదల సంక్షేమం కోసం ఒక్క పథకాన్ని ప్రకటించలేదు. కానీ, తెలంగాణలోని సకలజనుల శ్రేయస్సే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ 2017లో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును ఏర్పాటు చేసి పేద బ్రాహ్మణుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తిగా ఖ్యాతి దక్కించుకొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 2001 కింద బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్నది. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఆధ్వర్యంలో మొత్తం 8 పథకాలు అమలవుతున్నాయి. అవి.. వివేకానంద విదేశీ విద్యా పథకం, శ్రీరామానుజ ఫీజు



రీయింబర్స్‌మెంట్, వేద, శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, వేదహిత %--% వేద పాఠశాలలు, వేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, సంప్రదాయ పాఠశాల %--% కంచి కామకోటి పీఠం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం, విప్రహిత బ్రాహ్మణ సదనం, తెలంగాణ బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు శిక్షణనివ్వడం వంటి కార్యక్రమాలున్నాయి.

విదేశాల్లో చదువుకోవాలనుకునే పేద బ్రాహ్మణ విద్యార్థులు ఆర్థికసాయం పొందేందుకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం, పారిశ్రామిక ప్రోత్సాహానికి ఈ పరిషత్తు గత ఆరేండ్లుగా అండదండలు అందిస్తున్నది. కళాశాల ఫీజుల రాయితీలతో పాటు విదేశీ విద్యా పథకాల కింద ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల వరకు సాయం అందించింది. 2023 జనవరిలో ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన 121 మంది పేద విద్యార్థులకు అప్పటి ప్రభుత్వం విదేశీ విద్యా పథకానికి సంబంధించి మంజూరు పత్రాలు అందించింది. ప్రభుత్వ సాయంపై నమ్మకంతోనే వారంతా బ్యాంకుల్లో రుణాలు తీసుకొని అమెరికా, కెనడా తదితర దేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లారు. ఒక్కొక్కరు రూ.50 లక్షల పైచిలుకు రుణాలు చేసి విదేశాల్లో మాస్టర్స్ చదువుతున్నారు. ప్రస్తుతం వారి ఎంఎస్ పూర్తి కావస్తున్నది కానీ ఇంతవరకు నిధులు వారి ఖాతాల్లో జమ కాలేదు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఫీజు రూ.40 లక్షలపైనే ఉంటుంది. గత జనవరి నుంచి పలుమార్లు అప్పటి ప్రభుత్వాన్ని ఈ విషయం గురించి విన్నవించాం. తీరా నిధులు అందించే సమయానికి ఎన్నికల కోడ్ అడ్డు వచ్చింది. దీంతో మరోసారి నిరాశ తప్పలేదు. ఈ పథక నిధులు ఆపటం వల్ల ఎందరో పేద విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే విద్యార్థులు బ్యాంకుల్లో తీసుకొన్న రుణాల వడ్డీని వారి తల్లిదండ్రులు చెల్లిస్తున్నారు. మంజూరై ఏడాది గడిచినా ఇప్పటివరకు లబ్ధిదారులకు డబ్బు అందలేదు. ప్రాధాన్య క్రమంలో వివేకానంద విదేశీ విద్యా పథకాన్ని విస్మరించటం వల్ల రుణ భారం పెరుగుతున్నది. గత ప్రభుత్వం ఏటా రూ.100 కోట్ల నిధులను కేటాయించేది. ఈ నిధులతోనే వివిధ పథకాలు అమలవడంతో పేద బ్రాహ్మణుల స్థితిగతులు మెరుగయ్యాయి. ప్రభుత్వాలు మారినప్పుడు సంక్షేమ పథకాల విధానాల్లో మార్పులు అనివార్యమే. నామినేటెడ్ పోస్టులను రద్దు చేయడంలో అర్థం ఉన్నది. కానీ, వారితో పాటు లబ్ధిదారులను కూడా తొలగించడం సరైనది కాదు. అలాగే సంక్షేమ పథకాలను రద్దు చేయడం సబబు కాదు. విదేశాల్లో పీజీ, ఇతర ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్న వెనుకబడిన తరగతుల (బీసీ), ఆర్థికంగా వెనుకబడిన తరగతుల (ఈబీసీ) విద్యార్థులకు మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి పథకం కింద ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.20 లక్షలు అందజేస్తున్నది. విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, ఇతర ఖర్చుల కోసం ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతున్నది. కాగా, మహాత్మా జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకంలో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఈ పథకం మార్గదర్శకాలను మార్చేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్టు సమాచారం. మార్పులు చేస్తే చేయండి.. కానీ ఇదివరకే మంజూరు పత్రాలు పొంది విదేశాల్లో చదువుతున్న వారికి మొండిచెయ్యి చూపకూడదు. గత ప్రభుత్వం ఏటా జనవరిలో 150 మంది, ఆగస్టులో 150 మందిని ఎంపిక చేసి ఆర్థికసాయం చేసింది. దీంతో పాటు వీసా, ప్రయాణ ఖర్చులకు గరిష్ఠంగా రూ.50 వేలు అందించింది. ఇప్పటివరకు ఈ పథకం కింద సుమారు 2,700 మంది విద్యార్థులు లబ్ధి పొందినట్టు తెలుస్తున్నది. ఇదే తరహాలో ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద సాయం అందిస్తున్నది. ఈ పథకాలన్నీ అటకెక్కితే పేద విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారుల విషయంలో సానుభూతితో వ్యవహరించాలి. ఇప్పటివరకు ఈ పథకాల కింద మంజూరు పత్రాలు పొందినవారికి తక్షణమే నిధులు విడుదల చేసి ఆయా వర్గాల పేద విద్యార్థులను ఆదుకోవాలి. విధివిధానాల్లో మార్పుచేర్పులు చేసే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ, ఈ పథకం మీద కోటి ఆశలు పెట్టుకొని బ్యాంకుల్లో భారీగా రుణాలు తీసుకొని విదేశాలకు వెళ్లిన పేద విద్యార్థుల ఆశలు అడియాసలు కాకూడదు. ప్రభుత్వాలు మారినా పేదలకు అందే సంక్షేమ పథకాలు మారకూడదు.

## లే-ఆఫ్ సాగా.. 2024లోనూ వేల మంది టెక్ కొలువులు గోవిందా.. కారణమిదేనా..?!

కొత్త వసంతంలో ప్రతి ఒక్కరూ మెరుగైన జీవితం సాగించాలని కోరుకుంటారు. కానీ టెక్నాలజీ రంగంలో పని చేస్తున్న ప్రొఫెషనల్స్, ఎగ్జిక్యూటివ్‌లకు మాత్రం కాళరాత్రులు మిగులుస్తోంది. ఆర్థిక మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో గత రెండేండ్లుగా టెక్నాలజీ దిగ్గజ సంస్థలు పొదుపు చర్యలు పాటిస్తున్నాయి. ఇప్పటికే కొత్త సంవత్సరంలో 15 రోజులు గడిచిపోయాయి. వేల మంది టెక్, స్టార్టప్ ఉద్యోగులకు ఉద్యోగాలు పోయాయి. 2023లోనే భారీగా ఉద్వాసనలు పలికిన టెక్ సంస్థలు.. ఈ సంవత్సరంలోనూ అదే వరవడి కొనసాగిస్తున్నాయి. ఈ నెల 15 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 48 టెక్ కంపెనీలు 7,528 మంది నిపుణులను ఇంటికి సాగనంపాయని లే-ఆఫ్ ట్రాకింగ్ వెబ్ సైట్ లే-ఆఫ్స్.ఎఫ్‌వైఐ ప్రకటించింది. ఈ ఉద్వాసనలు 2024లోనూ కఠిన నిర్ణయాలకు దారి తీస్తాయన్న సంకేతాలు వస్తున్నాయి. 2023లో 1150కి పైగా టెక్ కంపెనీలు 2.60 లక్షల మందికి పైగా ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు ఇచ్చాయి. గూగుల్, అమెజాన్ సహా బిగ్ టెక్ కంపెనీలు పొదుపు చర్యల్లో భాగంగా మరిన్ని ఉద్యోగాలు తొలగించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాయి. ఈ ఏడాది 200 మంది సిబ్బందిని కేవలం 'టూ మినిట్స్ గూగుల్ కాల్'లో ఇంటికి సాగనంపుతూ తొలిసారి ఆదేశాలు జారీ చేసిన సంస్థగా ఆన్‌లైన్ రెంటల్ ప్లాట్ ఫామ్ 'ఫ్రంట్ డెస్క్' నిలిచింది. ఆల్ఫాబెట్ అనుబంధ సంస్థ గూగుల్.. డిజిటల్ అసిస్టెంట్, హార్డ్ వేర్ అండ్ ఇంజినీరింగ్ టీమ్స్‌ల్లో వందల మందిని ఇండ్లకు సాగనంపాలని నిర్ణయించుకున్నది. ఇక ఆన్ లైన్ ఆడియో బుక్ అండ్ పాడ్ కాస్ట్ సర్వీస్ అమెజాన్ అడిబుల్ సుమారు ఐదు శాతం ఉద్యోగులను తొలగించనున్నది. అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా స్ట్రీమింగ్ అండ్ స్టూడియో ఆపరేషన్లలో వందల మందిని ఇంటికి పంపేసింది. లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ 'అమెజాన్ ట్విచ్' 35 శాతం లేదా 500 మందిని ఇంటికి సాగనంపనున్నది. సోషల్ చాట్ అండ్ మెసేజింగ్ స్టార్టప్ డిస్ కార్డ్ సిబ్బందిలో 17 శాతం (170 మంది) తొలగిస్తామని ఈ నెల 11న ఇంటర్నల్ మెమోలో తెలిపింది. ఇక వీడియో గేమ్ సాఫ్ట్ వేర్ ప్రొవైడర్ యూనిటీ సాఫ్ట్ వేర్.. సుమారు 25 శాతం సిబ్బంది అంటే 1800 మందిని ఇంటికి సాగనంపేందుకు ప్లాన్ సిద్ధం చేసింది. ఐటీ కంపెనీ జిరాక్స్ సుమారు మూడు వేల మంది (15 శాతం) ఉద్యోగులను తొలగించనున్నది. అమెరికా బేస్డ్ ప్రాప్ టెక్ కంపెనీ ఫ్రంట్ డెస్క్ ఇప్పటికే 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది.



# రామ మందిర ప్రారంభంతో రూ.లక్ష కోట్ల బిజినెస్..

## తేల్చి చెప్పిన కెయిట్ సెక్రటరీ జనరల్

యావత్ భారతీయులకు ఆకాంక్షలకు ప్రతిరూపంగా ఈ నెల 22న అయోధ్యలో రామ మందిరి ప్రారంభోత్సవానికి అంగరంగ వైభవంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశవ్యాప్తంగా రూ.లక్ష కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని అఖిల భారత వ్యాపారుల సంఘం (సీఏఐటీ) అంచనా వేసింది. వివిధ రాష్ట్రాల్లోని 30 నగరాల పరిధిలో వ్యాపార సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యాపార సంఘాల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ అంచనాకు వచ్చామని కెయిట్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. భారతీయుల నమ్మకం, విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుకతో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకుంటాయి. ప్రజల విశ్వాసం, నమ్మకంతో దేశంలోని సంప్రదాయ ఆర్థిక వ్యవస్థ ఆధారంగా పలు కొత్త వ్యాపారాలు సృష్టించబడతాయి అని ప్రవీణ్ ఖండేల్వాల్ చెప్పారు.

రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశవ్యాప్తంగా వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో సుమారు 30 వేల విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీరామ్ చౌకీ, శ్రీరామ్ ర్యాలీలు, శ్రీరామ్ పాదయాత్ర, శ్రీరామ భజనలు, స్కూటర్ అండ్ కార్ ర్యాలీలు, ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీరామ్ పతాకాలు, బ్యానర్లు, టోపీలు, టీ-షర్ట్స్, రామ మందిరం చిత్రం ముద్రించిన కుర్తాలకు భారీ గిరాకీ ఏర్పడింది. %--%దేశవ్యాప్తంగా రామ మందిరాల మోడల్స్ కోసం డిమాండ్ శరవేగంగా పెరుగుతోంది. ఐదు కోట్లకు పైగా మోడల్స్‌కోసం ఆర్డర్లు వస్తాయని అంచనా వేస్తున్నాం. ఈ మోడల్ రామాలయాల నిర్మాణం కోసం వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో చిన్న తయారీ యూనిట్లు రేయింబవళ్లు కష్టపడుతున్నాయి%--% అని ప్రవీణ్ ఖండేల్వాల్ చెప్పారు. ఢిల్లీలోని పెద్ద చిన్న మార్కెట్లు.. 200కి పైగా ప్రధాన మార్కెట్లన్నీ వచ్చే వారానికి శ్రీరామ్ పతాకాలు, అలంకరణలతో నిండిపోతాయని ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. బృందావనం, జైపూర్ ప్రాంతాల నుంచి వచ్చిన గాయకులు, జానపద నృత్యకారుల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో దేశ రాజధాని ఢిల్లీ హోరెత్తుతుందన్నారు.



## నెలాఖరులోపు భారత్ మార్కెట్లోకి రియల్‌మీ 12 ప్రో సిరీస్ ఫోన్లు.. ఇవీ డిటైల్స్..?!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 12 ప్రో 5జీ సిరీస్ ఫోన్లను ఈ నెలాఖరులో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. రియల్‌మీ12 ప్రో 5జీ సిరీస్‌లో రియల్‌మీ12 ప్రో, రియల్‌మీ12 ప్రోం ఫోన్లు ఉంటాయి. రియల్‌మీ11 ప్రో, రియల్‌మీ11 ప్రోం ఫోన్లకు కొనసాగింపుగా ఈ ఫోన్లు వస్తున్నాయి. ఈ నెల 29 మధ్యాహ్నం 12 గంటలకు ఈ ఫోన్లు ఆవిష్కరిస్తున్నట్లు సంస్థ తెలిపింది. రియల్‌మీ12 ప్రోం వేరియంట్‌లో పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా ఉంటుందని ధ్రువీకరించింది. బ్యాక్ ప్యానెల్‌పై సర్క్యులర్ కెమెరా మాడ్యూల్ విత్ గోల్డెన్ డయల్ ఉంటుంది. సబ్ మెరైన్ బ్లూ కలర్ ఆప్షన్‌తోపాటు ఎక్స్‌ప్లోరర్ రెడ్ షేడ్ కలర్‌లో ఈ ఫోన్ వస్తుంది. రియల్‌మీ12 ప్రోం ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో అందుబాటులో ఉంటుందని తెలుస్తోంది. ఇక రియల్‌మీ12 ప్రో ఫోన్ నేవిగేటర్ బీగ్, సబ్ మెరైన్ బ్లూ కలర్ ఆప్షన్లతోపాటు 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో వస్తుంది. రియల్‌మీ12 ప్రో సిరీస్ ఫోన్లు ఆప్టికల్ ఇమేజ్ (ఓఐఎస్) మద్దతుతో 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్890 సెన్సర్ కెమెరా వస్తాయని ఇప్పటికే ధ్రువీకరించారు. అయితే బేస్ రియల్‌మీ 12 ప్రో ఫోన్ 32-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 2ఎక్స్ ఆప్టికల్ జూమ్, రియల్‌మీ 12 ప్రోం వేరియంట్ ఫోన్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ మద్దతుతో ఓవీ64బీ పెరిస్కోప్ టెలిఫోటో కెమెరాతో వస్తుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం రియల్‌మీ 12 ప్రో ఫోన్ 16-మెగా పిక్సెల్, రియల్‌మీ 12 ప్రోం ఫోన్ 32-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటాయి. రియల్‌మీ 12 ప్రోం ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ఎస్వోసీ, రియల్‌మీ 12 ప్రో ఫోన్ క్వాల్ కామ్ 6 జెన్ 1 ఎస్వోసీ చిప్ సెట్ కలిగి ఉంటాయి. రెండు ఫోన్లూ 67 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటాయని చెబుతున్నారు. 6.7-అంగుళాల కర్వ్‌డ్ ఎడ్జ్ ఫుల్ హెచ్డీం అమోలెడ్ ప్యానెల్స్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటాయి. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ 15 వర్షన్ పై పని చేస్తాయి. సెక్యూరిటీ కోసం ఇన్ డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్లు ఉంటాయని అంటున్నారు.



# రాష్ట్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర

రాష్ట్రంలోని 33 జిల్లాలను కుదించాలనే ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎందుకు వచ్చిందో మేధావులకు సైతం అంతుచిక్కడం లేదు. ముఖ్యమంత్రి నెల రోజుల పాలనా తీరు చూస్తుంటే% 'మాకు పాలించే తెలివి లేదు, మీరే పాలించండి. మేం బానిసల లెక్క మీ వద్ద పనిచేస్తాం. మా వనరులు, మా సంపద దోచుకుపోండి, మేం చూస్తూ ఊరుకుంటాం..' అన్నట్టు ఉన్నది.రాష్ట్రంలో పరిస్థితిని చూస్తుంటే జిల్లాలను కుదించడంలో రేవంత్ ఎత్తుగడ ఇదేనేమో అన్న అనుమానం నాకే కాదు, యావత్ రాష్ట్ర ప్రజలకు కలుగుతున్నది. లేకుంటే ఇప్పటికిప్పుడు జిల్లాలను కుదించే అవసరం రేవంత్‌కు ఎందుకు వచ్చింది. అసలు ఆ అవసరం కానీ, ఆ అవకాశం కానీ లేదు. ఉన్నపళంగా జిల్లాలను కుదించే ఆలోచన వెనుక మర్మం ఏమిటోనని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

'చిన్న రాష్ట్రాలు, చిన్న జిల్లాలు అభివృద్ధికి చిహ్నాలు' అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు. ఆయన ఆలోచనా విధానం ప్రకారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించి ప్రజలకు చక్కటి, సౌకర్యవంతమైన పాలన అందిస్తే, జిల్లాలను కుదించి ప్రజలను ఇబ్బంది పెట్టాలనే ఆలోచన సీఎం రేవంత్‌రెడ్డికి ఎందుకు వచ్చిందో మరి. రాష్ట్రంలో చిన్న జిల్లాలు ఏర్పాటయ్యాక ప్రజలకు సౌకర్యంగా మారాయి. జిల్లాకో కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని పాలనా విభాగాలు ఒక్కచోట చేరి ప్రజా సమస్యలను గంటల్లోనే పరిష్కరించారు. ప్రజలు కలెక్టర్‌ను నేరుగా కలిసి వారి సమస్యను చెప్పి, వెంటనే పరిష్కరించుకునే అవకాశం ఉంది. జిల్లాలు కుదిస్తే ఆ అవకాశం ప్రజలకు దక్కకుండా పోతుందనడంలో సందేహం లేదు. ఉన్నతాధికారులు సైతం జిల్లా అంతటా కలియదిరిగి ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిశీలించి పరిష్కరించిన సందర్భాలను గతంలో మనం చాలా చూశాం. ఇప్పుడు జిల్లాలను కుదించాలనే ఆలోచన వెనుక పెద్ద కుట్రనే దాగి ఉన్నదనేది అందరికీ అర్థమవుతున్నది.సాధారణంగా ఎన్నికల్లో గెలిచిన ఏ పార్టీ అయినా మొదట ప్రజలకు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పోతుంది. ఎందుకంటే ఆ హామీలను నమ్మే ప్రజలు ఏ పార్టీకైనా అధికారం ఇస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. కానీ, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే పనులను కాంగ్రెస్ పార్టీ ముందటేసుకుంటున్నది.కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పోకడలకు పోతున్నది. దానికి తాజా ఉదాహరణే కాంగ్రెస్ పేరు మార్చి ప్రవేశపెట్టిన 'రైతుభరోసా' పథకం. ఆ పథకం కింద ఎకరానికి ఏటా రూ.15 వేలు ఇస్తానని ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి ఇవ్వకపోగా ఇప్పటికి రైతుల ఖాతాల్లో జమచేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం సిద్ధంగా పెట్టిన 'రైతుబంధు' డబ్బులను కూడా రైతుల ఖాతాల్లో జమ చేయడం లేదు. తత్ఫలితంగా రైతులు 'రైతుబంధు' మొర్రో అని మొత్తుకుంటున్నారు. ఇక ఆర్భాటంగా ప్రవేశపెట్టిన 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం'లో అనేక ఇబ్బందులున్నాయి. సరైన బస్సులు లేక, బస్సులున్నా అందులో సీట్లు లేక మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుండటం అమానవీయం.ఆరోగ్యశ్రీ పరిధిని కేసీఆర్ ప్రభుత్వం ఏడాది కిందనే రూ.10 లక్షలు చేసింది. దాన్ని మరిచిపోయిన కాంగ్రెస్ నాయకులు ఆరోగ్యశ్రీ పరిధిని పెంచామంటూ డాంబికాలు ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో చేయాల్సిన అభివృద్ధి పనులు, చేస్తామన్న హామీలను పక్కన పడేసి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కేసీఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే కుట్రలు పన్నుతున్నదని ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్నది. స్పష్టంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలంతా కలిసి ఆడిన నాటకంలో పాపం తెలంగాణ ప్రజలు బలయ్యారు. ఇది నూటికి నూరు పాళ్లు నిజం. కేసీఆర్ పాలనా విధానాన్ని చూసి ఓర్చుకోలేని కొందరు కాంగ్రెస్ నాయకులు, కుహనా మేధావులు ప్రజల్ని తప్పుదోవ పట్టించారు. యూట్యూబ్ చానళ్లు ఏర్పాటుచేసుకుని ప్రజల మనసుల్లో విషం నింపింద్రు. నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టడంలో సఫలమయ్యారు. నిజం గడప దాటేలోపు అబద్ధం ఊరంతా



తిరిగివచ్చినట్టు ఈలోపు జరగాల్సిన నష్టం జరిగింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభు త్వం ఏర్పడి నెలరోజులు దాటింది. ఈ కాలంలో అనేక తప్పుడు నిర్ణయాలు జరుగుతున్నాయి. గతంలో తప్పు తప్పు అని గొంతు చించుకున్న స్వయం ప్రకటిత మేధావులు ఎవ్వరూ ఇప్పుడు నోరు విప్పడం లేదు. ప్రశ్నిం చే గొంతుకలని డబ్బా కొట్టుకున్న బుద్ధిజీవులు కానరాకుండా పోయారు. పచ్చబడ్డ తెలంగాణను మంటల్లో నెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నా యి. అయినా ఈ కుహనా మేధావులు, బుద్ధిజీవులకు చలనం రాకపోవడం శోచనీయం.పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ నిధుల కొరత రాలేదని ప్రజలకు తెలుసు. చిరుద్యోగులను సైతం ఆదరించి వారికి జీతాలు అందించిన ఘనత ఆయనది. హోంగార్డులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీల వేతనాలు పెంచిన ఘనత ఆయనది. బీడీ కార్మికులకు, నేతన్నలకు, గౌడన్నలకు, వికలాంగులకు వృద్ధులకు, బోధకాలు బాధితులకు ఇలా ఎంతోమందికి పింఛన్లు ఇచ్చి ఆదుకున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ. 'తిండి పెట్టే రైతన్న మరణం దేశానికి అరిష్టం' అని రైతులను ఆదుకున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది. కేసీఆర్ హయాం లో రాష్ట్రం దివాళా తీసిందని బద్నాం చేస్తూ ఉద్యోగులకు జీతాలు ఆలస్యం చేస్తూ, రైతులకు రైతుబంధు వేయకపోవడం లాంటి కాంగ్రెస్ ప్రభుత్వ వికృతచేష్టలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. దేశానికే రోల్‌మోడల్‌గా ఉన్న స్థాయి తెలంగాణది. అలాంటి తెలంగాణ స్థాయిని దేశవ్యాప్తంగా దిగజార్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగడం అత్యంత హేయం. ఎవరిది మాటల ప్రభుత్వమో, ఎవరిది చేతల ప్రభుత్వమో ప్రజలకు ఇప్పటికే అర్థమైంది.

# టీచర్ల సమస్యలు పరిష్కారమయ్యేనా?

హైకోర్టు స్టేల కారణంగా నిలిచిపోయిన టీచర్ల బదిలీలు, పదోన్నతుల కోసం ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత విద్యా వ్యవస్థపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలి. ఓవైపు ఐఏఎస్, ఐపీఎస్ (పోలీసు ఉన్నతాధికారులు) బదిలీలు కొనసాగుతున్నాయి.మరోవైపు అన్ని ప్రభుత్వ శాఖల్లో త్వరలో అధికారులు, సిబ్బందిని బదిలీ చేయనున్నట్టు సీఎం ప్రకటించడంతో ఉపాధ్యాయులు కూడా బదిలీల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. కొంతమంది ఐదారు ఏండ్లుగా ఒకేచోట పనిచేస్తున్నారు. మరికొంత మంది ఉపాధ్యాయులు పన్నెండు, పదమూడేండ్లుగా ఒకే పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు.గతంలో ప్రధానోపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరిగాయి. స్కూల్ అసిస్టెంట్ బదిలీలు జరిగినా కొత్త పాఠశాలల్లో చేరకుండా వారంతా పాత పాఠశాలల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. కొత్త పాఠశాలల్లో చేరేందుకు ప్రభుత్వ ఉత్తర్వుల కోసం వెయ్యి కండ్లతో ఆశగా ఎదురు చూస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు జరగలేదు. స్కూల్ అసిస్టెంట్ బదిలీలు జరిగినా ఇంకా రిలీవ్ కాలేదు. భాషోపాధ్యాయులకు, ఎస్జీటీ తత్సమాన క్యాడర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలకు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు బదిలీలలో 10 పాయింట్లు కేటాయించింది.ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాఠశాలలకు రానటువంటి ఉపాధ్యాయ సంఘాల నాయకులకు అదనంగా 10 పాయింట్లు కేటాయించడం అన్యాయమని కొంతమంది హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. భార్యాభర్తలు ఒకే జిల్లాలో పని చేస్తున్నవారు ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఎయిడెడ్, ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారికి స్పౌజ్ పాయింట్లు ఇవ్వగా దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో బదిలీలు పెద్ద సమస్యగా మారింది. పలు కారణాల వల్ల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల పిటిషన్ విచారణ ఇప్పటికే ఐదారుసార్లు వాయిదా పడింది. గతేడాది వేసవి సెలవుల కంటే ముందే బదిలీలు, పదోన్నతులు జరుగుతాయని అనుకుంటే హైకోర్టులో వరుస స్టేలతో వాయిదాల పర్వం కొనసాగింది. ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో బదిలీలు, పదోన్నతుల కోసం ఉపాధ్యాయులు హైకోర్టు, విద్యా శాఖ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోసారి వాయిదా పడతాయనే భయం ఉపాధ్యాయులను వెంటాడుతున్నది. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పదోన్నతులు జరిగి ఎనిమిదేండ్లు దాటింది. టెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారికే పదోన్నతులు దక్కుతాయని నిబంధనలు పెట్టగా.. దీనిపై సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో ప్రభుత్వానికి ముందుకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. 2010కి ముందు ఉద్యోగంలో చేరిన వారికి టెట్ అవసరం లేదని నోటిఫికేషన్‌లో ఇచ్చి ఇప్పుడు

భవనాలు, క్రీడా మైదానాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, సైన్స్ లాబ్‌లను ఏర్పాటు చేసి ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలలను తీర్చి దిద్దడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసులతో అడ్మిషన్లు పొందేంతగా పోటీ నెలకొన్నది.మరోవైపు తెలుగు, హిందీ, ఉర్దూ మిగతా దేశీయ భాషలను బోధించే ఉపాధ్యాయులకు గత 26, 27 ఏండ్ల నుంచి పదోన్నతులు లేవు. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తూ వారంతా ప్రాథమిక పాఠశాల స్థాయి వేతనాలు తీసుకుంటూ శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురవుతున్నారు. అప్పటి సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 10,596 భాషోపాధ్యాయులకు ఉన్నతీకరణ చేస్తూ జీవో జారీ చేశారు. ఉన్నతీకరణలో తమకు అవకాశం ఇవ్వాలని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులు హైకోర్టుకు వెళ్ళి స్టే తీసుకొచ్చారు. పదోన్నతులు తీసుకొని ఉన్నతీకరణలో జోక్యం చేసుకోవద్దని ఎంత చెప్పినా వినకపోవడంతో ఎస్జీటీ ఉపాధ్యాయులకు న్యాయం చేయడానికి 10 వేల పోస్టులను ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులను పదోన్నతుల కింద ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ విషయం హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసి స్టేను వెకెట్ చేసి ఉన్నతీకరణ చేయాలని చాలామంది ఎదురు చూస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌లు మాత్రమే బోధించాలనే నిబంధన అమలులో ఉన్నది. భాషా పండిత వ్యవస్థను రద్దు చేసి ఉన్నత పాఠశాలలో బోధిస్తున్న భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్ హోదాకు పెంచాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.ఉపాధ్యాయ సంఘాలతో సమావేశంలో 'మాది పెద్ద సంఘం అంటే మాది పెద్ద సంఘం' అంటూ భేషజాలకు



వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు బదిలీలు, పదోన్నతులు వాయిదా పడ్డాయి. రాష్ట్రంలోని 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చడం, జీ.వో 317 పేరిట మారుమూల ప్రాంతాలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సర్దుబాటు, స్థానికులు స్థానికేతరులుగా మారామని, తమకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం స్టే విధించడంతో గతంలో బదిలీల ప్రక్రియ నిలిచిపోయింది. ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోసం గతేడాది విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్‌లో పదోన్నతులకు టెట్ తప్పనిసరి అని ప్రకటించడంతో సీనియర్ ఉపాధ్యాయులు అయోమయంలో పడ్డారు. ముందుగా పదోన్నతులు కల్పించి రెండు, మూడేండ్లలోపు టెట్ ఉత్తీర్ణత సాధించాలనే నిబంధనలు పెడితే సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుంది.ప్రధాన ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల పదోన్నతుల కోసం టెట్ తప్పనిసరి చేయడంతో వేలమంది ఉపాధ్యాయులు పరీక్ష కోసం ఎదురు చూస్తున్నారు. సంవత్సరానికి రెండు, మూడు సార్లు టెట్‌ను నిర్వహించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో ఎలాంటి స్టే లేదు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ మేనేజ్‌మెంట్ వారీగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయవచ్చు. టెట్ పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధన మాత్రమే ఉన్నది. ప్రభుత్వం దాన్ని రెండు, మూడు సంవత్సరాల గడువు ఇచ్చి పదోన్నతులు ఇవ్వడంలో ఎలాంటి ఆటంకాలు, అడ్డంకులు లేవు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలే ఉండటం వల్ల ప్రభుత్వ, పంచాయతీరాజ్ కామన్ సీనియారిటీ గొడవ లేదు. ప్రభుత్వ పోస్టులను హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల చేత భర్తీ చేయడంలో ఎలాంటి ఆటంకాలు గానీ, అడ్డుగోడలు గానీ లేవు. ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకపోవడం వల్ల మూడు, నాలుగు పీజీలు, పీహెచ్‌డీలు చేసిన వారు కూడా ఉద్యోగంలో ఏ హోదాలో చేరారో అదే హోదాలో పదవీ విరమణ చేస్తున్నారు. విద్యార్థులకు ప్రయోజనం కలగడానికి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గ ఉపాధ్యాయులు లేరు. ఉపాధ్యాయులు ఎక్కువ మంది ఉన్నచోట విద్యార్థులు లేరు. ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ( రేషనలైజేషన్ ) ఎనిమిదేండ్ల కిందట జరిగింది. గత ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించింది. పాఠశాలలకు నూతన

పోకుండా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఆఫీసు సబార్డినేట్‌గా ఎంపికైన ఉద్యోగులు అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ వరకు ఐదారు పదోన్నతులు పొంది పదవీ విరమణ చేస్తున్నారు. ఉపాధ్యాయులు మాత్రం ఏ హోదాలో ఉద్యోగంలో చేరుతున్నారో అదే హోదాలో పదవీ విరమణ చేయాల్సి రావడం విచారకరం. ప్రతి ప్రభుత్వ శాఖలో చేరిన ఉద్యోగులు తమ సర్వీసు కాలంలో మూడు, నాలుగు పదోన్నతులు పొందాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. రాష్ట్ర విద్యాశాఖలో మాత్రం చిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొంతమంది తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మొత్తం ఉపాధ్యాయుల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఉపాధ్యాయుల సమస్యలను గాలికొదిలేసిన కొంతమంది నాయకులు కొత్త ప్రభుత్వంతో చేరి పెత్తనం చెలాయించడానికి, తమదే పెద్దన్న పాత్ర ఉండాలని పావులు కదుపుతున్నారు. అటువంటి వారి పట్ల ఉపాధ్యాయులు జాగ్రత్తగా వ్యవహరించాలి.ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపాలి. ఏటా కనీసం ఒక్కసారైనా పదోన్నతులు, బదిలీలు జరిగేలా మార్గదర్శకాలు రూపొందించాలి. జీవో 317 సమస్యను పరిష్కరించాలి. నగదు రహిత ఆరోగ్య కార్డులను పంపిణీ చేయాలి.ప్రైవేట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కూడా కార్డులు పనిచేసేలా చూడాలి. నగదు రహిత ఆరోగ్య కార్డుల కోసం తమ జీతం నుంచి ఒక శాతం వేతనం ఇవ్వడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారు. నూతన ప్రభుత్వంలో త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాను.

# లంకేశ్వరి

అహల్య, సీత, ద్రౌపది, తార, మండోదరి.. పురాణ ప్రపంచం మెచ్చిన పంచపాత్రలు. మహావనితలు. అందులోనూ మండోదరి వ్యక్తిత్వం శిఖరసమానం. దేవకాంత, కానీ అసురుడి ఇల్లాలు. మదినిండా మానవత, చుట్టూ రాక్షసగణం. ధర్మ పక్షపాతి, అధర్మవర్తనుడైన భర్తను కాపాడుకోవాల్సిన దుస్థితి. వైవిధ్యమైన మండోదరి వ్యక్తిత్వాన్ని విశ్లేషిస్తూ మానిని జె.ఆనందని రచించిన 'మండోదరి: క్వీన్ ఆఫ్ లంక' ఆంగ్ల పుస్తకం ఈ మధ్యే విడుదలైంది. త్రేతాయుగం నుంచి కలికాలం వరకూ.. కాలం మారినా ఏమాత్రమూ మారని మహిళ అంతరంగ ఘర్షణను హృద్యంగా చిత్రించారు మానిని.మొత్తంగా మండోదరిని ఎలా చూడాలి? విఫలనారిగా భావించాలా, అశక్తురాలైన స్త్రీగా అర్థం చేసుకోవాలా? రావణుడి వినాశనం తప్పదని ముందే ఊహించిన తాత్వికురాలిగా గుర్తుంచుకోవాలా? ఈ అభిప్రాయాలన్నీ నిజం కావచ్చు. అబద్ధాలూ కావచ్చు. సీతాదేవిలోని ఉదాత్త గుణాలన్నీ తనలో ఉన్నా.. రావణుడిని భాగస్వామిగా ఎంచుకోవడం వల్లే ఆమె పాత్రకు గ్రహణం పట్టింది. ఆ మబ్బుల్ని తొలగించే ఓ చిన్న ప్రయత్నం 'మండోదరి: క్వీన్ ఆఫ్ లంక'

మధుర ఓ అప్సరకాంత. శివ భక్తురాలు. ముక్కంటి మీద మనసు పడింది. కటాక్షం కోసం ఘోర తపస్సు చేసింది. పార్వతీపతి దిగొచ్చాడు కానీ, ఆ పడతి కోరికను కాదన్నాడు. 'నువ్వు కాకపోయినా.. నీ అంతటివాడిని వరుడిగా ప్రసాదించు చాలు' అని వేడుకుంది. 'తథాస్తు' అన్నాడు త్రిశూలధారి. అయినా, ఆశ చావక.. గౌరీదేవి లేని సమయంలో కైలాసానికి వెళ్లింది మధుర. యోగనిద్రలో ఉన్న మహాదేవుడిని పరవశింపజేసింది. అంతలోనే జగన్మాత రానే వచ్చింది. విషయం అర్థమైపోయింది. 'పన్నెండేండ్ల కాలం మండూకంలా బతికెయ్' అని ఆమెను శపించింది.అంతలోనే శివుడు కల్పించుకుని.. 'ఇదంతా లోక కల్యాణం కోసమే. మహా శివభక్తుడిని నువ్వు మనువాడతావు' అని సర్దిచెప్పాడు. ఆ మండూకమే.. మన కథానాయిక మండోదరి! పుష్కరకాలం తర్వాత మాయాసురుడనే రాక్షస రాజు దంపతులకు పసిబిడ్డగా లభిస్తుంది. బాల్యంలోనే సకల విద్యలూ నేర్చుకుంటుంది. యుద్ధ తంత్రాన్నీ అభ్యసిస్తుంది. పాలనలో తండ్రికి చేదోడుగా ఉంటుంది. ఆమె వ్యక్తిత్వం నిరుపమానం. మహా ఆత్మాభిమాని. సంక్షోభ సమయాల్లోనూ సమర్థంగా వ్యవహరించింది. కానీ, రామాయణం ఆ పాత్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వ లేదనే అపవాదు ఉంది. ఆ లోపాన్ని సరిచేయడానికే ఈ ఇతి వృత్తాన్ని ఎంచుకున్నానని చెబుతారు మానిని. ఆ ప్రయత్నంలో జైన రామాయణాల సాయాన్నీ తీసుకున్నారు. సమస్యలూ సవాళ్లూ ఎదురైనప్పుడు, కష్టాలూ కన్నీళ్లూ వెంటాడినప్పుడు.. కుమిలిపోవాల్సిన పన్లేదు. కుంగిపోవాల్సిన అగత్యమూ లేదు. ఆ సమయంలో సీత ఉంటే ఎలా వ్యవహరించేది? తార అయితే ఏం చేసేది?.. అనుకోగలిగితే ఎక్కడలేని ధైర్యం వస్తుంది.అహల్యా ద్రౌపదీ సీతా తారా మండోదరీ తథాపంచకన్యా స్మరేన్నిత్యం మహాపాతక నాశనం..శ్లోక అంతరార్థమూ ఇదే. భర్త వెనుకే అడుగులు .. సహధర్మచారిణిగా మండోదరి సర్వకాల సర్వావస్థల్లోనూ భర్త వెంటే నడిచింది. రావణుడు దారి తప్పుతున్నప్పుడు.. అర్ధాంగిగా అతని మనసు మార్చే ప్రయత్నం చేసింది. ఏదో ఒకరోజు దశకంఠుడు మారి పోతాడనే ఆశించింది. రావణుడు-మండోదరి జంటది ప్రేమ వివాహం. సృష్టిలోనే అత్యంత సౌందర్యరాశిని మనువాడాలనే ఆరాటంతో.. విశ్వయాత్రకు బయల్దేరతాడు రావణ బ్రహ్మ. అప్పుడే, మండోదరి తారసపడుతుంది. ఆమె అందానికి మైమరచిపోతాడు. రుద్రతేజస్సుతో వెలిగిపోతున్న ఆ అసుర సార్వభౌముడూ ఆమెను అమితంగా ఆకర్షిస్తాడు.'మండోదరీ! నాతో జీవనం అంత సులభం కాదు. ముల్లోకాలను పాదాక్రాంతం చేసుకోవాలన్నదే నా లక్ష్యం. నా జీవితమే ఓ పోరాటం' అంటాడు రావణుడు. 'స్వామీ మీ ఉన్నతికి సహకరించడం భార్యగా నా బాధ్యత. మిమ్మల్ని ఎప్పుడూ నిరాశపరచను' అని మాటిస్తుంది మండోదరి. తను కాకుండా మరో మహిళ..



ధన్యమాలిని కూడా రావణుడి జీవితంలో ఉందని తెలిసిప్పుడు, మండోదరి మనసుకు గాయం అవుతుంది. అంతలోనే తమాయించుకుంటుంది. 'రాజకీయ కారణాలతో జరిగిన వివాహం అది. మనసా, వాచా, కర్మణా.. రావణుడు మనువాడిన మహిళను నేనే' అని సర్దిచెప్పుకొంటుంది. రావణుడు కూడా 'ఏ కాంత అయినా.. నీ తర్వాతే' అని మాటిస్తాడు. ఆ మాత్రందానికే సగటు ఇల్లాలిలా పొంగిపోతుంది మండోదరి. ఈ ఘట్టాన్ని హృద్యంగా ఆవిష్కరించారు మానిని.

సీత .. మండోదరి

సీత విషయంలో రావణుడి ప్రతి చర్యనూ మండోదరి ఖండించింది. స్వయంవరానికి వెళు న్నప్పుడు అడ్డు చెప్పింది. సీతను అపహరించే ప్రయత్నమే వద్దని వారిస్తుంది. 'ఆమె నిప్పు. ముట్టుకుంటే మసైపోతావు' అని హెచ్చరిస్తుంది. 'తోటి మహిళగా సీత పట్ల సానుభూతి ఉంది. ఓ భార్యగా భర్త నిర్ణయాన్ని గౌరవించాల్సిన బాధ్యతా ఉంది' అంటూ కుమిలిపోతుంది. మంచిచెడుల మధ్య నలిగిపోతున్న ఓ మహిళగా మండోదరి పట్ల ఎంతో సానుభూతి చూపించారు రచయిత్రి. పత్నీధర్మాన్ని పాటించే ఇల్లాలిగా, లంకేశ్వరుడి పట్టపురాణిగా.. తన బాధ్యతలకు న్యాయం చేసే క్రమంలో ఆమెలోని స్త్రీ సహజ హృదయం మరుగునపడిపోయిందేమో అనిపిస్తుంది చాలాసార్లు. ఆ మాట నిజం కూడా. ఓ సందర్భంలో రావణుడు మాట తూలడంతో మండోదరి ఆత్మహత్యకు ప్రయత్నిస్తుంది. రెండు రోజుల తర్వాత కానీ ప్రాణాపాయం నుంచి బయటపడదు. ఆ సంఘటన రావణుడిలో పశ్చాత్తాపం కలిగిస్తుంది. 'నా కోపం నీ ప్రాణాల మీదికి తెచ్చింది. క్షమించు హృదయేశ్వరీ' అని వేడుకుంటాడు. అసురపతిని అంతగా కదిలించగల శక్తి యావత్ రామాయణంలో మండోదరికి మాత్రమే ఉంది. కొన్ని రామాయణాల ప్రకారం.. రావణ సంహారం తర్వాత మండోదరి విభీషణుడిని మారు మనువు చేసుకుంటుంది. ఆ నిర్ణయాన్ని కూడా భూతద్దంలో చూడలేం. అది యుగధర్మం కావచ్చు. స్త్రీవాదుల కోణంలో చూస్తే.. అధర్మవర్తనుడైన భర్త పట్ల, అతని మరణానంతరం నిరసన తెలిపిన తీరూ కావచ్చు.

# లెక్కలంటే.. లెక్కేలేదు!

నాలుగో తరగతి తెలుగు వాచకంలో 'సొంతలాభం కొంతమానుకు.. పొరుగు వారికి తోడుపడవోయ్' అన్న గురజాడ గేయం ఉంది. పాఠం చెప్పగానే సరిపోదు. 'గట్టి మేల్ తలపెట్టవలనోయ్' అని కూడా అనుకున్నారు కామారెడ్డి జిల్లా గాంధారిలోని మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాల ఉపాధ్యాయులు. గణిత సమస్యల చిక్కుముడులు విప్పేందుకు ట్రిక్కులెన్నో చెప్పడం మొదలుపెట్టారు ప్రధానోపాధ్యాయిని బొంపెల్లి భవాని. ఆమెతో మిగతా టీచర్లు.. సుజాత, భాగ్య, నిఖిత చేతులు కలిపారు. విద్యార్థుల కోసం.. ఉపాధ్యాయుల కోసం.. ఉద్యోగార్థుల కోసం బడిలో చెప్పిన పాఠాల్నే యూట్యూబ్‌లోనూ అందుబాటులో తెచ్చారు. ఆ కష్టం ఫలించింది. లక్షల్లో వ్యూస్!

## ఛలో ఛలో

ఈ ఛానెల్ మొదలుపెట్టడానికి ఓ బలమైన కారణం ఉంది. అదేమిటో భవానీ టీచర్ మాటల్లోనే.. "నాకు చిన్నప్పటి నుంచీ డ్యాన్స్ అంటే ఇష్టం. కాకపోతే నేర్పేవాళ్లే లేరు. నేర్చుకున్నా ప్రదర్శించే అవకాశాలు రాలేదు. ఆ సమస్య స్టూడెంట్స్‌కు రాకూడదని మా కోరిక. సుజాత టీచర్ స్వయంగా పిల్లలకు డ్యాన్స్ నేర్పించారు. పిల్లలు నేర్చుకున్నది ప్రదర్శించడానికి స్కూల్ డే నిర్వహించాం. అంతా అందమైన దుస్తుల్లో ముస్తాబై వచ్చారు. సంతోషంగా సంబురాలు చేసుకున్నారు. మా బడిలో చాలామంది పేద పిల్లలే. ఈ సంతోషాల్ని వారు పెద్దయ్యాక కూడా చూసుకునేలా %దీశీఎజూవశ్రీశ్రీఎ దీష్ట్రుఋఝుఅఱ% పేరుతో యూట్యూబ్ ఛానెల్ పెట్టాం. ఇలా ఓ ముచ్చట తీరింది. మేం లెక్కలతోపాటు ఇంగ్లిష్, తెలుగు, పరిసరాల విజ్ఞానానికి ఆటపాటలు జోడించి రకరకాల



బొమ్మలు తయారు చేశాం. కళ్లకు కట్టినట్టు చెబుతుంటే పిల్లల రెప్పలార్పకుండా చూస్తారు. చూసింది మర్చిపోరు.మాడల్ లెసెన్స్ (కాంప్లెక్స్ మీటింగ్)లో మేం పాఠాలు చెబితే 'మాకు షేర్ చేస్తే మేమూ నేర్చుకుంటాం' అన్నారు తోటి టీచర్లు. 'మీ ఛానెల్ ఉంది కదా! అందులో పెడితే మాకు హెల్ప్ అవుతుంది' అని సలహా ఇచ్చారు. అందరికీ ఉపయోగపడే వీడియోల్లో క్వాలిటీ ఉండాలనే ఉద్దేశంతో మంచి కెమెరా, స్టాండ్, మైక్ కొన్నాను. మా ఆయన కూడా వీడియో ఎడిటింగ్‌కు సహకరిస్తున్నారు. వీడియో పాఠాలతో పిల్లల్లో చాలా మార్పు వచ్చింది. యూట్యూబ్‌లో తమ పిల్లలు కనిపిస్తున్నారని తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు. పిల్లలు కూడా శుభ్రమైన దుస్తుల్లో, అందంగా ముస్తాబై వస్తున్నారు. పరిశుభ్రత పెరిగింది. వినయమూ పెరిగింది. మా ఛానెల్ 2023 ఏప్రిల్‌లో మొదలైంది. తొమ్మిది నెలల్లోనే 80 వేలమందికి పైగా ఫాలోవర్స్ ఏర్పడ్డారు. ఈ వీడియోలు చూసి అంతా అభినందించారు. 'మా పిల్లలకు ఆన్‌లైన్ క్లాస్ చెబుతారా?' అని మెసేజ్‌లు పంపుతున్నారు" అని సంతోషంగా చెబుతారామె.

## గణిత చిట్కాలు

'సబ్‌స్క్రైబ్ చేయండి. లైక్ చేయండి. షేర్ చేయండి. గంట కొట్టండి' అంటూ ఎపిసోడ్ ఎపిసోడ్‌కు సోది చెప్పకుండా సూటిగా స్టార్ట్ చేస్తారు భవానీ టీచర్. నచ్చిన వాళ్లు ఎటూ చూస్తారని నేరుగా లెక్కల్లోకే పోతారు. ప్రాథమిక తరగతుల్లో చతుర్విధ ప్రక్రియలు తెలుసుకుంటే గణితంలో ఆరితేరినట్టే! ఇవి కూడా రాని పిల్లలు చాలా బడుల్లో ఉన్నారు. ఈ లెక్కలను నేర్చుకుంటే సరిపోదు, వేగంగా చేయడం సాధన చేస్తేనే పోటీ ప్రపంచంలో దూసుకుపోతారు. ఆ వేగాన్ని అందుకునేలా గణితంలో ఎన్ని చిట్కాలున్నాయో.. అన్నీ నేర్పిస్తున్నారు భవానీ టీచర్.

ఎక్కాలు వస్తే ఎంతపెద్ద లెక్కలైనా చిటికెలో పని. ఎక్కాలు లెక్క



తప్పితే మాత్రం.. గంటసేపు కుస్తీ పట్టినా ఫలితం తేలదు. చిక్కు వీడదు. అందుకే బడి పిల్లలు ఇరవై వరకూ ఎక్కాలు బట్టీ పట్టేస్తారు. గుణించేప్పుడు, భాగించేప్పుడు అంతకన్నా పెద్ద ఎక్కాలతో పెట్టుకుంటే మాత్రం తడబాటు తప్పదు. అలాంటి లెక్కల్ని కూడా వేగంగా పరిష్కరించడం నేర్పుతున్నారు భవానీ టీచర్. ఈ హెడ్మాస్టరమ్మ బోర్డుపై లెక్క రాస్తుండగానే పిల్లలు సమాధానాలు చెప్పేస్తున్నారు. అంత హుషారుగా ఉంటాయి క్లాసులు. రేఖల మధ్య తొక్కుడు బిళ్ల ఆడుతూ రేఖా గణితాన్ని ఓ ఆటలా నేర్పిస్తారు భవాని. రెక్కలొచ్చిన సీతాకోక చిలుకల్లా పిల్లలు గెంతు తుంటే, ఎవరికైనా.. 'ఆడుతున్నారా? చదువుతున్నారా?' అనే సందేహం కలుగుతుంది. ఆ కిటుకులన్నీ ఏ పాఠశాల విద్యార్థులైనా నేర్చుకునేలా.. ఆమె సహోద్యోగులు భాగ్య, నిఖిత రికార్డు చేసి, ఎడిట్ చేస్తున్నారు. ఆ వీడియో పాఠాలు %దీశీఎజూవశ్రీశ్రీఎ దీష్ట్రుఋఝుఅఱ% అనే యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ అవుతాయి.

## చదువుల షూటింగ్..

## సర్కారు బడికి సై

ఐదేండ్ల క్రితం.. గాంధారి బాలికల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య యాభై లోపే. బడి శిథిల స్థితిలో ఉండేది. ఓ దాత ఇరవైవేలు, భవాని భర్త మరో ఇరవై వేలు విరాళంగా ఇచ్చారు. దీంతో బడికి రంగులేశారు. రంగురంగుల బొమ్మలు, వర్ణమాల, అంకెలు గోడలపై గీయించారు. బడి రూపురేఖలే కాదు పాఠాల తీరునూ మార్చేశారు. దీంతో, పిల్లల సంఖ్య పెరిగింది. గ్రామాభివృద్ధి కమిటీ స్వచ్ఛందంగా ఇద్దరు విద్యా వలంటీర్లను నియమించింది. ఇప్పుడు 150 మంది విద్యార్థులున్నారు. ఈ స్కూలు 'మన ఊరు మన బడి'కి ఎంపికయ్యాక లేని సౌలత్ లేదు! 'ప్రైవేటు స్కూళ్ల కంటే ఈ గవర్నమెంట్ బడే బాగుంది. మీరెందుకు ప్రైవేటు బడికి పంపుతున్నరు' అని ప్రశ్నిస్తారు ఐదో తరగతి విద్యార్థిని శ్రీజ తల్లి లక్ష్మి. మిగిలిన తల్లిదండ్రులూ ఆమెతో గొంతు కలుపుతారు. మద్దతు పలుకుతారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# సాయిపల్లవిల చెల్లె యమ స్పీడ్ గురూ..

సాయిపల్లవి చెల్లెలు యమ స్పీడ్‌లో ఉంది.. తొందరలోనే పూజా కన్నన్ పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు తెలుస్తోంది! పండగపూట తన బాయ్‌ఫ్రెండ్‌ను పూజా కన్నన్ పరిచయం చేయడంతో ఈ విషయం బయటపడింది. తన బాయ్‌ఫ్రెండ్‌తో దిగిన ఫొటోలను ఒక వీడియోను పూజా కన్నన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. ‘ ఈ అందమైన లిటిల్ బటన్ నిస్వార్థంగా ఎలా ప్రేమించాలో నేర్పించాడు. ప్రేమలో ఓలా ఓపికగా ఉండాలో అతనే నేర్పించాడు. అతనే వినీత్. నిన్నటివరకు నా క్రైమ్ పార్టనర్.. ఇప్పుడు నా పార్టనర్. ఐ లవ్‌యూ’ అంటూ ఇన్‌స్టాలో రాసుకొచ్చింది.



ముసిముసి నవ్వులతో మురిపిస్తున్న ఆకాంక్ష పూరి..

# సంక్రాంతి బరిలో దూసుకెళ్తున్న నా సామి రంగ..

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున నటిస్తోన్న తాజా చిత్రం నా సామి రంగ . కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. నాగార్జునకు చాలా కాలం తర్వాత మళ్లీ సరైన హిట్టు పడ్డట్టేనని అప్‌డేట్స్ చెబుతున్నాయి. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో నా సామి రంగ వసూళ్లు ఎలా ఉన్నాయో చూస్తే.. ఈ విషయం అర్థమవుతుంది. రెండు రాష్ట్రాల్లో నా సామి రంగ రూ. 4.33 కోట్ల షేర్ రాబట్టింది. రానున్న రోజుల్లో ఈ కలెక్షన్లు మరింత మెరుగ్గా పెరుగనున్నట్టు ట్రేడ్ పండితులు అంచనా.






# తంత్ర పాట విడుదల

అనన్య నాగళ్ల హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం తంత్ర. ఇందులో ధనుష్ రఘుముద్రి హీరోగా నటిస్తున్నారు. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్లపై నరేష్‌బాబు, రవిచైతన్య నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి ‘ధీరే ధీరే..ధీరే’ అంటూ సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను నిర్మాతలతో కలిసి పాయల్ రాజ్‌పుత్, అనసూయచేతుల మీదుగా విడుదల చేశారు.



# ఫిబ్రవరి 23న ‘తిరగబడరసామీ’ విడుదల

రాజ్‌తరుణ్ హీరోగా డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ‘తిరగబడరసామీ’. మాల్వి మల్హోత్రా కథానాయిక. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృథ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి కీలక పాత్రల్లో నటించారు.

# సంక్రాంతి సందడి.. ట్రెండింగ్‌లో స్టిల్స్

క్లాస్, మాస్, యాక్షన్.. ఇలా ఏ రోల్‌లో అయినా సరే అభిమానులను ఇంప్రెస్ చేయడంలో విజయ్ దేవరకొండ రూటే సెపరేటు అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రౌడీ వేర్‌లోనైనా, ట్రెండీ డ్రెస్సులోనైనా, సంప్రదాయ వస్త్రధారణలోనైనా.. నయా లుక్‌లో కనిపించాలంటే విజయ్ తర్వాతే ఎవరైనా అని నెట్టింట ప్రత్యక్షమయ్యే ఫొటోలు చెబుతాయి. తాజాగా ఈ హీరో సంప్రదాయ లుక్‌లోకి మారిపోయాడు.సంక్రాంతి సంబురాల్లో భాగంగా విజయ్ దేవరకొండ పంచెకట్టులో మెరిసిపోయాడు. అమ్మానాన్న, తమ్ముడు ఆనంద్‌తో కలిసి ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్నాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు సంక్రాంతి వేడుకల్లో భాగంగా మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ అంతా ఒక్క చోట చేరి సందడి చేసింది. బెంగళూరులో అల్లు, మెగా ఫ్యామిలీ మెంబర్స్ అంతా సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు.



# 18 న ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## -ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

18 న ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్ పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 28 వ వర్ధంతి ఈనెల 18 న ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మూడో పట్టణ ప్రాంతంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం కాల్వ వడ్డులోని నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన నగర అధ్యక్షుడు వడ్డెం విజయ్ రాష్ట్ర కార్యదర్శి నాగండ్ల మురళి నగర ప్రధాన కార్యదర్శులు ప్యారిస్ వెంకన్న గుండె పిన్ని నాగేశ్వరావు మూడో పట్టణ ప్రాంత నాయకులు కందిబండ నరసింహారావు తలపునేని జయరాం దారపునేని చెన్నయ్య డివిఎస్ సత్యనారాయణ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పలసం వెంకటేశ్వర్లు పెద్దినేని రామారావు సామినేని శేషు పెండ్యాల నరసింహా రావు తదితరులు అన్నదాన ఏర్పాట్లను పరిశీలించారు.అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నగరంలో భారీ బైక్ ర్యాలీ మహా అన్నదానం త్రీ టౌన్ సెయింట్ జోసెఫ్ మరియు మార్కెట్ ఏరియాలో మహా అన్నదానం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.తెలుగుదేశం కుటుంబ సభ్యులు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమము ను విజయవంతం చేయాలన్నారు.

## అక్షిత అక్షరం... ప్రజాయుధం.. తాసిల్దార్ నిజాముద్దీన్







**మాడుగులపల్లి, అక్షిత ప్రతినిధి :**

అక్షిత అక్షరం... ప్రజాయుధంలా పరిడవిల్లుతుందని మాడుగులపల్లి తాసిల్దార్ నిజాముద్దీన్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో అక్షిత స్టాఫ్ రిపోర్టర్ దర్శనం రాంబాబు ఆధ్వర్యంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. అనంతరం పలు రాజకీయ నాయకులతో క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కోటేశ్వరి,ఆర్ఐలు అత్తరలీ, రేణుక, పశు వైద్యశాల డాక్టర్ వినయ్, వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, తెలుగుదేశం మండలం పార్టీ అధ్యక్షుడు రసూల్,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏడుకొండలు, ఎర్ర మాద శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కుక్క ముడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్పతి ట్రస్టుతో పేదలకు చేయూత...ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పానుగోతు లక్పతి నాయక్ ట్రస్టు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యా, వైద్య సేవలు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, గెజిటెడ్ మాజీ ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ పానుగోతు లక్పతి నాయక్ పేరుమీద అతని తనయుడు పానుగోతు గోపీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్పతి నాయక్ ట్రస్ట్ టెస్ట్ విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్లు ప్రదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి లక్పతి నాయక్ సేవలు చిరస్మరణీయమన్నారు. గురుకులాల రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సక్రునాయక్ మాట్లాడుతూ లక్పతినాయక్ ట్రస్ట్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలన్నారు. అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ లక్పతినాయక్ నిరంతరం విద్యాభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ట్రికర్ రాష్ట్ర మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్య కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి లక్పతి నాయక్ అన్నారు. సోదర భావంతో మెలిగామని ఏ విషయమైనా చర్చించుకునే వారమని, లక్పతి సేవలను కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కే.శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేశారన్నారు. ఎంఇఓలు బాలాజీనాయక్, చత్రునాయక్ లు ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంచేందుకు ఉత్తీర్ణత శాతం సాధించేందుకు లక్పతి నాయక్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ అధ్యక్షత వహించగా లక్పతినాయక్ సతీమణి పద్మ, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్రెడ్డి, పి.హనుమంతునాయక్, హథిరాంనాయక్, హెచ్ఎం వెంకన్ననాయక్, గోపి నాయక్, కృష్ణకాంత్ నాయక్, తిరుపతి నాయక్, నాగు నాయక్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, జి.నాగమణి, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శిలు మోర్తాల శ్రీనివాసరెడ్డి, కర్ర విజయలక్ష్మి, అడావత్ చిన్న వెంకన్న, సామ సైదులు, హరి, కే.నాగయ్య, ట్రస్టు సభ్యులు అజయ్, విజయ్, జీవన్, డాకునాయక్ పాల్గొన్నారు.

## పొంగులేటి శీనన్న అభిమానుల ఆధ్వర్యంలో తలసేమియ వ్యాధి గ్రస్తులకు రక్త దాన శిబిరం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్ద గోపతి గ్రామ పంచాయితీ లో తలసేమియ వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్త దాన శిబిరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్ద మునగాల సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను హాజరు అయి రక్త దాన శిబిరంను ప్రారబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని రక్త దానం చేయడం వలన మన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్ని దానాల కన్న రక్త దానం మిన్న అని పొంగులేటి శ్రీనన్న ఇన్స్పిరేషన్ తో సేవాకార్యక్రమాలు చేస్తున్నామని రంజిత్ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా వుంటాడని అన్నారు. రంజిత్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ శిబిరంలో 70 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉటుకూరి రంజిత్ దొడ్డ బాబు నరేంద్ర నాయుడు పపగంటి చిన్నబాబు నున్న సత్యనారాయణ నాగేశ్వర రావు బండి నాగేశ్వరావు బొడ్డు నారసింహరావు నక్క కిషోర్ దుంపల కిషోర్ దేవర కొండలు తదితరలు పాల్గొన్నారు.

## అగ్రంపహాడ్ జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి... ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం గీసుకొండ మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొని మనుగొండ నుండి నాగయ్య పల్లి మీదుగా మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ రోడ్డును పరిశీలిస్తూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అగ్రంపహాడ్ కు చేరుకున్నారు.అనంతరం అగ్రంపహాడ్ లోని సమ్మక్క సారలమ్మ గద్దెల చుట్టూ ఫినిషింగ్ ను పరిశీలించారు గద్దెల సమీపంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, రోడ్లు ఇతర మౌలిక వసతులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని త్వరగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## "మిర్యాల" ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి...ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో సక్రమంగా పారిశుధ్య పనులు నిర్వహించాలని పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మంగళవారం ఉదయం 5 గంటలకు మిర్యాలగూడ మున్సిపల్ జవాన్లు, కార్మికులతో





సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి, ప్రతిరోజూ పారిశుద్యం పనులు చేయాలని, చెత్త సేకరించే వాహనాలు ప్రతీ వాడకు వెళ్ళాలని వారికి ఆదేశాలిచ్చారు. అలాగే ప్రజలతో మమేకమై, ఒకరికొకరు సహకరించుకుంటూ మిర్యాలగూడ పట్టణాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉంచాలని కోరారు. తొలుత పట్టణంలోని పలు వాడాలలో పర్యటించి పారిశుధ్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్ .. వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం కొత్త సామ్యా తండా గ్రామానికి చెందిన దనావత్ హనుమానాయక్ కి చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడంతో 5లక్షల నగదు, 7 తులాల బంగారం అగ్నికి ఆహుతి అయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా వచ్చే లోగా మొత్తం దగ్ధమైంది. మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు నాగునాయక్, సిద్ధూనాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన. సిఐ క్రాంతి కుమార్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

గొందళి సమాజ్ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను గొండళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఏక్ నాథ్ దుస్గే తో కలిసి ఆవిష్కరించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్.ఈ సందర్భంగా సిఐ.క్రాంతి కుమార్, మాట్లాడుతూ పాత సంవత్సరం జ్ఞాపకాలకు వీడ్కోలు పలికి నూతన సంవత్సర స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బస్సు రాము, గొందళి సమాజ్ సంఘం సభ్యులు డి.రాహుల్,కె.అనిల్, జి.అంబదాస్,బి.నితీష్, ఎన్.మోహిత్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలని సిపిఎం నాయకుల డిమాండ్



**చేర్యాల,జనవరి 16 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో మాట్లాడుతూ గత శు క్రవారం కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల పెద్ద చెరువు కట్ట పరిశీలన చేస్తే చేర్యాల తహసిల్దార్ ఎలా వెళ్లారని ప్రశ్నించారు.ఒక రాజకీయ పార్టీ పరిశీలనకు వెళ్లిన చేర్యాల తహసిల్దార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలని హితువు పలికారు. చేర్యాల తహసిల్దారుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## మిర్యాలగూడపై రాప్ పాటను విడుదల చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం, 17 జనవరి 2024

పేజీలు : 8


# నేడు కోమటిరెడ్డి రాక




**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండకు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రానున్నారు. నల్గొండ పట్టణంలో రెండు మున్సిపల్ రోడ్ల పనులకు శంఖుస్థాపన చేయను న్నారు. అనంతరం ఆర్.డి. ఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంతో పాటు,జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న అభివృద్ధి పనులు.. వాటి స్థితిగతుల గురించి జిల్లా కలెక్టర్ తో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారని, తదుపరి నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ లో నిర్మించతలపెట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పనులకు భూమి పూజ చేస్తారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం ఒక ప్రైవేటు పాఠశాల ప్రారంభోత్సవంలో పాల్గొని మధ్యాహ్నం హైదరాబాద్ కు బయలుదేరుతారని సమాచారం.

# అభివృద్ధి పనుల పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మధిర నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ శాఖలచే పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. మధిర మునిసిపల్ పరిధిలో టెండర్ ప్రక్రియ పూర్తయి...మిగతా 2లో



# నిరుపేద కుటుంబానికి అండగా

వార్త 8లో



# పునరావాస కేంద్రాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

వార్త 3లో




# నకిరేకంటి నర్సింహ్మాకు సిపియం ఘన నివాళి

వార్త 8లో

# నిదానపల్లిలో కుక్కల బెడద తీరేది ఎన్నడో?

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో గ్రామంలో రాకపోకలు సాగించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీటికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీల్లో ఎంపిక



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ కు చెందిన కె.కృష్ణగౌడ్, లావణ్య కుమారుడు మాస్టర్ ధనుష్ జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీల్లో ఎంపిక అయ్యాడు. ఝూర?ండ్ రాష్ట్రం రాంచీ నగరంలో ఈనెల 17న జరగబోయే జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ కు అండర్-14 విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొననున్నారు. ధనుష్ గోవా, ఇండోర్ లలో వివిధ టోర్నమెంట్ల లో పాల్గొని ప్రతిభ చాటారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యతోపాటు క్రీడలో రాణించే విద్యార్థులను ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని పలువురు కోరుతున్నారు.



# వడాయిగూడెం గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు

వార్త 2లో

# ఆపదలో అండగా నేనున్నాంటూ..

-పదవులు శాశ్వతం కాదు..ప్రజాసేవే వారి ధ్యేయం

-నియోజకవర్గమే కుటుంబంగా భావిస్తున్న వైనం

-సమస్యలు తెలుసుకునేందుకే రాజకీయాల్లోకి

-ప్రజలకు వెన్నుదన్నుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

-ఆయన కృషికి పలువురి ప్రశంసలు..



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రస్తుత కాలంలో సాయం కావాలని అడిగితే చాలు చాలా మంది ఏదో ఒక సాకుతో తప్పించుకుంటున్నారు.ఏదైనా కష్ట మొస్తే సొంత కుటుంబ సభ్యులు సైతం ముఖం చాటేసే పరిస్థితులు సమాజంలో ఉన్నాయి.. అయితే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాత్రం తన నియోజకవర్గంలో ఏవరికి ఏ సాయం కావాలన్నా స్పందిస్తున్నారు..సాయం చేయడం కర్తవ్యంగా భావించి తనవంతు సహాయ సహాకారాలు అందచేస్తు న్నాడు..అందులో భాగంగా ఇటీవల జనగామ మండలం పెంబర్తిలో తుపాకుల గంగరాజు ఇద్దరు కుమార్తెలు దుర్గమ్మ గుడి వద్ద కారు ఆక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడ్డారు..వెంటనే స్థానిక నాయకులు పల్లాకు సమాచారం అందించారు..వెంటనే చలించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో క్షతగాత్రులను తన సొంత హాస్పిటల్ అయిన నీలిమా హాస్పటిల్ కు తరలించారు..అక్కడి డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. కాగా, మనుష లందరిలో మానవత్వం ఉన్న మనుషులు వేరుగా ఉంటారని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చూసి చలించిన ఎమ్మెల్యే పల్లా వెంటనే తన సొంత ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న ఆయన సేవలను జనగామ నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు..ఇలాంటి ఆపద్బాంధవుని మన జనగామ ఎమ్మెల్యే గా ఎన్నుకున్నం దుకు ఎంతో గర్వపడుతున్నామని బాధిత కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వడాయిగూడెం గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు

ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేసిన గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో మంగళవారం రోజు కనుమ పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , ఎంపిటిసి రాంపల్లి కృష్ణ గౌడ్ సారథ్యంలో గ్రామ బొడ్రాయి సెంటర్లో సర్పంచ్ మనీష్ గౌడ్ నేతృత్వంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామ మహిళలు సుమారు 120 మంది మహిళలు ముగ్గులు వేశారు. ఇందులో భాగంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రథమ , ద్వితీయ , తృతీయ బహుమతులతో పాటు స్పెషర్ కుక్కర్లు , ముత్యాల హారాలు , స్మార్ట్ గడియారాలతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు సుమారు 500 విలువగల చీరలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు భోగి , సంక్రాంతి , కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో ప్రథమ బహుమతి 15 తులాల వెండిని రంగా శిరీష అంజమ్మ అందుకోగా , ద్వితీయ బహుమతిని కళ్లెం ప్రవళిక పది తులాల వెండిని అందుకోగా , తృతీయ బహుమతిని తాడెం సునీత ఐదు తులాల వెండిని అందుకున్నారు. బబ్బురి మమత , కోట ఉమారాణి , మచ్చ వానిలు ముత్యాల హారాల బహుమతులను అందుకున్నారు. రంగ జ్యోతి , కళ్యాణి , బబ్బూరి అన్నపూర్ణలు 12 లీటర్ల ప్రెజర్ కుక్కర్ లను అందుకున్నారు. నీల ప్రియాంక , కొత్త సత్యమ్మ భాగ్య , వల్లాల రేణుకలు స్మార్ట్ వాచీలను బహుమతులను గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈనెలతో సర్పంచుల కాలం ముగియడంతో , గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు , వార్డు సభ్యులకు , కో ఆప్షన్ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , గుండు ముత్తయ్య గౌడ్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్ చేతుల మీదుగా 500 విలువగల చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి నీలా అంజనేయులు , కోశాధికారి గుండు రవి , ఉత్సవా కమిటీ సభ్యులు నోముల నరసింహ (సీఈఓ) , మాటూరు శంకర్ , పబ్బాల చిన్న , కోఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , బబ్బురి పెద్ద సురేష్ గౌడ్ , రాజేంద్ర , కోట్ల చంద్రశేఖర్ (సీఎం) ఎస్సీ సెల్ అధ్యక్షుడు , కోట సుధాకర్ , చుక్కల మల్లయ్య , కళ్లెం సాగర్ , కోట లక్ష్మయ్య , అంజయ్య , యాదయ్య , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పురోగతిలో ఉన్న పనుల పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు.వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని ట్రాఫిక్ లేకుండా వుండే రహదారిపై వారికి వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు.ట్యా%శీ%క్ బండ్ పై రోడ్డు వెడల్పుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబారిపేట చెరువులో గణేష్ నిమజ్జనానికి బదులు ప్రత్యామ్నాయ చెరువును గుర్తించాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖచే చేపట్టాల్సిన నూతన పనులు, బిటి రోడ్ల అభివృద్ధి పై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యార్థులు లేక మూతబడిన పాఠశాలల భవనాలను నియోజకవర్గంలో మంజూరు అయి ఇతర ప్రదేశాల్లో నడుస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలలకు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో 3 ఎస్సి, 4 బిసి ఒక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా స్వంత భవనాలు లేని వాటికి స్థల కేటాయింపు అయినచోట భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాన్నారు.కట్టలేరు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.జాలిముడి పనులు అసంపూర్తిగానే అప్పగించారని మిగులు పనులు పూర్తి చేయించాలని అన్నారు. జాలిముడి ప్రాజెక్ట్ రెండో దశ పనులకు సర్వే ప్రక్రియ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జాలిముడి కుడి ఎడమ కాల్వల ఆధునికీకరణ చేయాలన్నారు.స్నానాల లక్ష్మీపురం దేవాలయాన్ని అభివృద్ధి పర్చలన్నారు.నదికి ఇరువైపులా స్నానఘట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. మధిర పెద్ద చెరువు జమలాపురం ఇంద్రాయ చెరువు బండ్లను అభివృద్ధి చేయాలన్నారు.నియోజకవర్గ పరిధిలో 131 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు ఇంకనూ స్వంత భవనాలు లేని పంచాయతీలకు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పంచాయతీలకు నూతన భవన నిర్మాణాలు చేపట్టి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నవాటి జాబితా ఇవ్వాలన్నారు. కనెక్టివిటీ లేని అనుబంధ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 245 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 89 పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టగా 50 పాఠశాలల్లో పనులు పూర్తికాగా 14 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు పూర్తయి పునః ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అధికారులు అన్ని పారామీటర్స్ తనిఖీలు చేయాలన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేయాలని పనుల పూర్తికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన అన్నారు.అనంతరం రూ. 34 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో ఉపముఖ్యమంత్రి పరిశీలించారు.ఆసుపత్రి ప్లానును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రూ 2.65 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ క్రికెట్ పిచ్ లాంగ్ జంప్ కోర్ట్ అవుట్ డోర్ ఖోఖో కోర్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ కళాశాల డిగ్రీ కళాశాల ను పరిశీలించారు. కళాశాల స్థలానికి ప్రహారి గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. కళాశాల విద్యార్థులు మినీ స్టేడియంలో క్రీడా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్ పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్ జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరుగుతున్న వాహనాలను స్వాధీనం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరుగుతున్న వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ పి. రాఘవేందర్ మంగళవారం తెలిపారు. పట్టణంలో వాహనాల తనిఖీలో ఏడు ద్విచక్ర వాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నెంబర్ ప్లేట్స్ లేకుండా తిరిగితే కఠిన చర్యలు తప్పవని, నెంబర్ ఉండి పెట్టని వారు వెంటనే పెట్టాలని, లేని వారు వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకుని రోడ్డు మీదికి రావాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# పునరావాస కేంద్రాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



జిల్లాలో డిండి ఎత్తిపోథల పథకం కింద చేపట్టిన రిజర్వాయర్ ల భూసేకరణ, పునరావాస కేంద్రాల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ తో కలిసి రెవెన్యూ, భూసేకరణ, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లోడిండి ఎత్తి పోతల పథకం కింద చేపట్టిన సింగ రాజు పల్లి, చింతపల్లి,డిండి మెయిన్ కెనాల్, కిష్టరాయినిపల్లి, శివన్న గూడెం, గొట్టిముక్కల రిజర్వాయర్ ల భూసేకరణ,పునరావాస కేంద్రాల ఏర్పాటు పనుల ప్రగతి పై సమీక్షించారు. ఏ.యం.అర్.పి. లో బాగంగా చేపట్టిన పెండ్లిపాకల, ఉదయ సముద్రం,డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్,యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ భూ సేకరణ, పునరావాస పనులు పై,అంబా భవాని,అయిటి పాముల,కాళేశ్వరం, పోగిళ్ల ఎత్తి పోతల పథకం పనుల ప్రగతి పై సుదీర్ఘంగా సమీక్షించారు. డిండి ఎత్తి పోతల పథకం సంబందించి నిర్వాసితులపునరావాస కల్పన కు పి.డి.నోటిఫికేషన్ జారీ చేయాలని అర్.డి. ఓ దేవరకొండను ఆదేశించారు.ఉదయ సముద్రం కెనాల్ పెగ్ మార్కింగ్ పనులు వేగవంతం చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు రవి, దామోదర్ రావు, శ్రీరాములు,ఇరిగేషన్ ఈ ఈ లు యాదన్ కుమార్,రాములు, యల మందయ్య,శ్రీధర్ రావులు, ఈ ఈ బుచ్చయ్య, యూనిట్-1 ఆఫీసర్ లీల, సూపర్ ఇంటెండెంట్ లు హేమలత, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐకమత్యాన్ని పెంచుతాయి... కౌన్సిలర్ జక్కుల

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



క్రీడలతో ఐకమత్యం మానసిక ఉల్లాసం పెరుగుతాయని 17 వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ అన్నారుదివి 15-01-2024 సోమవారం రోజున జనగామ పట్టణంలోని స్థానిక 17 వ వార్డు యువతకు , మహిళలకు వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ యూత్ వారి సహకారంతో సంక్రాంతి క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జక్కుల అనిత మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సంక్రాంతి పండుగ సందర్భంగా వార్డు యువత మొత్తం ఒకె వేదికపై వచ్చి క్రీడలు నిర్వహించుకొవడం, అందులో నన్ను 13 సంవత్సరాల నుండి భాగస్వామ్యం చెయ్యడం మా అదృష్టంగా భావిస్తున్నామని, క్రీడలతో ఐకమత్యం మానసిక ఉల్లాసం పెరుగుతాయని , యువకులు ఉపాదితో పాటు క్రీడల్లో రాణించి మన వార్డుకు మంచి పేరుతో పాటు ఆదర్శంగా నిలవాలని కోరారు... 20 సంవత్సరాల నుండి మంచి ఉద్దేశ్యంతో క్రీడలు నిర్వహిస్తున్న శ్రీ ఆంజనేయ యూత్ వారి కృషి అభినందనీయమని అందులో మమ్ముల్ని భాగస్వామ్యం చేస్తున విషయాన్ని మేము ఎప్పటికి మరువలేమని, అందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతాభివంద నాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ యూత్ కార్యవర్గం , వార్డు యువకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కమలుద్దీన్ , కందుల రాజు , కెమిడి కృష్ణ , మాటూరి శ్రీను , పండుగ సాయి , మార్క ప్రవీణ్ , నిమ్మ రాకేష్ , రాఘవుల మహేష్ , శంకర్ , చిలుకమారి మనోహర్ , చింతకింది నరేష్ , కిరణ్ , విక్రమ్ , బెజాడి కేశవులు , కూరపాటి రాజ్ చంద్ర ,పిట్టల సతీష్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ , చిగురు నవీన్ , బెజాడి హరీష్ , చిల్కమారి మని , గుండ శ్రీను , తాళ్ల శ్రీకాంత్ , బాలుతో పాటు వార్డు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# నకిరేకంటి నర్సింహా కు ఎమ్మెల్యే ఘన నివాళి





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెళ్ళంకి గ్రామనికి చెందిన నకిరేకంటి నర్సింహా అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహనికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం చేశారు.

# దళిత్ జస్టిస్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ గా అమరారపు తిరుమలేష్ ...

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈ దేశంలో ఉన్న అణగారిన వర్గాలు ఆర్థికంగా , రాజకీయంగా , విద్యపరంగా నేటికి అసమానతలకు గురై అన్ని రంగాలకు దూరమౌతునే ఉన్నారు. నేటి యువత పెడదారి పట్టకుండా అన్ని రంగాలలో అభివృద్ధే ధ్యేయంగా "దళిత్ జస్టిస్ ఫోరమ్" ముందున్న కర్తవ్యం. ఈ దేశ ప్రజల ఆర్థిక , రాజకీయ , అసమానతలను రూపుమాపేందుకు పోరాడుతున్న దళిత్ జస్టిస్ ఫోరమ్ కు తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ గా అమరారపు తిరుమలేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దళిత్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు మేడి నరేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఆడెపు త్యాగరాజు , రాష్ట్ర ముఖ్య సలహాదారులు వహబ్ బాబా , రాష్ట్ర కో - కన్వీనర్ గిరి దర్శనం పలువురు పాల్గొన్నారు.



# సాంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు తెలియపరచడం కోసమే ముగ్గుల పోటీలు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



మహిళ సంక్షేమ మండలి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి రంగోలి ముగ్గుల పోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాశేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు శేరిలింగంపల్లి కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో మహిళ సంక్షేమ మండలి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన రంగోలి ముగ్గుల పోటీలకి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని పోటీపడుతూ రంగుల హరివిల్లులతో సంక్రాంతి సాంస్కృతులను తెలియపరిచేలా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. ప్రతి మహిళకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు సాంప్రదాయాలను సాంస్కృతులను తెలియజేయడమే సంక్రాంతి పండుగ ప్రత్యేకత అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని అన్నారు. అనంతరం రంగోలి ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం గౌరవ కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు అయోధ్య సీతారాముల వారి అక్షింతలను స్థానిక ప్రజలకు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ మండలి ప్రెసిడెంట్ రమాదేవి, వార్డ్ మెంబర్ శ్రీకళ, స్వరూప, సుజాత, లావణ్య, మనీల, భాగ్యలక్ష్మి, సౌజన్య, చంద్రకళ, జయ, కళ్యాణి, సుజాత, లయన్స్ క్లబ్ మెంబర్స్ నిర్మల, సోమేశ్వరరావు, రవీందర్, వెంకట్ రెడ్డి, కుటుంబ రావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వీరమళ్ళ యాదయ్య గౌడ్ అనే వ్యక్తి మృతి

**- పూలమాల వేసి నివాళులు అర్పించిన**

**- పరిటాల రవి కుమార్ గౌడ్**




నకిరేకల్ అక్షిత ప్రతినిధి

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమళ్ల యాదయ్య గౌడ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుడుకున్న పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ కుటుంబాన్ని ఓదార్చి, మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర వెంకటయ్య గౌడ్, ఎర్ర రవి గౌడ్, వీరమళ్ళ నర్సింహా గౌడ్, వీరమళ్ళ రమేష్ గౌడ్, లింగస్వామి గౌడ్, బాలగోని నర్సింహా గౌడ్, ఎర్ర మహాలింగం గౌడ్, పాల్గొన్నారు.

# ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో కీతవారిగూడెంలో 20 కుటుంబాలు కాంగ్రెసులో చేరిక

గరిడేపల్లి అక్షిత న్యూస్.



గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ఈ రోజు వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలకు చెందిన వారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో గరిడేపల్లి మండల మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు చాందిమియా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చాందిమీయా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మంత్రివర్యులు శ్రీ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కీతవారిగూడెం గ్రామ అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరికి మంత్రి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. గీత కార్మిక సంఘం అధ్యక్షులు గుండు శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మెంబర్ అమరవరపు సైదులు, గుండు మట్టయ్య గౌడ్, గూడేపు శ్రీనివాస్, బండారు లక్ష్మయ్య, అమరవరపు సుధాకర్, చింతమల్ల ప్రభాకర్, నర్సింగు ఎల్లయ్య, గుండు వెంకన్న గౌడ్, గుండు వెంకటరమణ, నకిరేకంటి రవి, అమరవరపు, మేళ్ళచెర్వు రామమూర్తి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, రేఖ బక్కయ్య, వరికుప్పల శ్రీను, తదితరులు ఈ కార్యాక్రమంలో పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆసరాగా మిత్రబృందం.

## అందరూ కలిసి చదువుకున్నారు ఆపదలో అండగా ఉన్నారు.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

పోనుగోడు గ్రామానికి చెందిన నవ్య ను అమినాబాద్ కి చెందిన మల్లెపల్లి భాస్కర్ కి ఇచ్చి వివాహం జరగ్గా ఇటీవల అతను అనారోగ్యంతో మరణించడంతో ఆమెతో పాటు విద్యోదయ హై స్కూల్ లో కలిసి చదువుకొన్న 2011 - 2012 బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు,స్నేహితరాలు చిన్న వయసులోనే భర్తని కోల్పోయి చిన్న పిల్లలు కలిగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బొలిశెట్టి నవ్య ని కలిసి ఓదార్చి తామందరం అండగా ఉంటామని ధైర్యం చెప్పి తమ వంతు సహాయంగా 40000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ రోజు పొనుగోడు లో వారు మాట్లాడుతూ కలిసి చదువుకోవడమే కాదు కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికి ఒకరు తోడుగా అండగా నిలవాలని అన్నారు. స్నేహం అంటే సంతోషాన్ని మాత్రమే పాలుపంచుకోవడం కాదన్నారు. కష్టాల్లో వారికి అండగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.



# తెలంగాణ ద్రోహి వైయస్ షర్మిల

**-టిఆర్ఎస్ (డెమోక్రటిక్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

ఖమ్మం/అక్షిత బ్యూరో :



తెలంగాణ ఆడపడుచు అంటూ తెలంగాణ కోడలినంటూ తెలంగాణలో పార్టీ పెట్టి వందలకొద్దీ నాయకుల ఆస్తులను కొల్లగొట్టిన ఆంధ్రా ద్రోహి వైయస్ షర్మిల టిఆర్ఎస్ (డెమోక్రటిక్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఆరోపించారు. నిన్న మీడీయాతో మాట్లాడుతూ తెలంగాణలోనే పుట్టాను. తెలంగాణలోనే పెరిగాను. తెలంగాణలోనే చదువుకున్నాను. తెలంగాణలో నే బిడ్డలను కన్నాను. చావైనా మరణమైన తెలంగాణ తో నే ముడిపడి ఉన్నది అని చెప్పిన నయవంచకురాలు వైయస్ షర్మిల అని అన్నారు. ఎందరో పార్టీలు పెట్టారు. కను మరిగైపోయారు. మీలా ఆత్మ అభిమానం చంపుకొని తెలంగాణ ప్రజలను మోసం చేయలేదని తెలంగాణ నాయకుల జేబులు కొల్లగొట్టలేదన్నారు. వైయస్ షర్మిలను నమ్మి లక్షల రూపాయలు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆగమాగమైనారు. మీలాంటి నమ్మకద్రోహికి ఆంధ్రాలో కూడా తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. విలువలు లేని రాజకీయాలు చేస్తున్న మీరు. తెలంగాణ ప్రజల దృష్టిలో చచ్చిపోయారు. మీరు తెలంగాణలో భ్రష్టు పట్టుకుపోయిన హీనస్థితిలో ఉన్నారని ఆరోపించారు. రాజకీయాలకు వస్తే మాట మీద నిలబడాలి. ఇచ్చిన మాట చేసిన వాగ్దానం తప్పమని పదేపదే చెప్పి తెలంగాణ నాయకుల గుండెల్లో గునపం దింపి తెలంగాణ ప్రజల ఆత్మ అభిమానాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఆంధ్రాలో పీసీసీ చీఫ్ గా నియమించబడిన మీరు మూడు నెలల తర్వాత కనుమరుగై పోతారని మీ పతనాన్ని మీరే శాసించుకున్నారు. మీ రాజకీయ జీవితాన్ని మీరే నాశనం చేసుకున్నారు. మీ లాంటి దుర్మార్గులకు ఆంధ్రా రాజకీయాలలో కూడా స్థానం ఉండదని టిఆర్ఎస్ (డెమోక్రటిక్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ హెచ్చరించినారు.

# మాదిగ చర్మకారుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాబిషేకం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం జడ్పీ సెంటర్లో రాష్ట్ర మాదిగ చర్మకారుల లెదర్ పరిశ్రమ భూముల లీడ్ క్యాప్ మెగా లెదర్ పార్క్ ను కృషి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర మాదిగ చర్మకారుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఇటికల లత చర్మకారుల రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు ఎప్పుడు న్యాయం జరుగుతుందని అదేవిధంగా ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కూడా దళితుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి లెదర్ పార్క్ ను మంజూరు చేయడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్లమానికి చర్మకారుల సంఘం అండగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ



కార్యక్రమంలో కార్యదర్శి కందికట్ల ధనలక్ష్మి కుక్కల వెంకటరమణ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి చిలపాక రమణ మల్లెపాకు రమాదేవి జిల్లా సహాయ కార్యదర్శి గరిక బాలమ్మ కుక్కల వెంకమ్మ కుక్కల సత్యవతి, గరిక సుగుణ మరియు చర్మకారుల రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీను దోమ్మటి ఇమాన్యులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మ వారిని దర్శించిన సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ హీరో శ్రీకాంత్, ఊహ దంపతులు. వారి కుటుంబ సభ్యులకు ఆలయ ఈఓ వారికి స్వాగతం పలికి సన్మానించారు లడ్డు ప్రసాదం అందించి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పేరికేడు మల్లన్న జాతరలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి**

వందల సంవత్సరాల చరిత్ర కలిగిన పెరికేడు మల్లన్న జాతరకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరయ్యారు. రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో నిర్వహించే మల్లన్న జాతరకు హాజరైన



ఎమ్మెల్యేకి ఒగ్గు కళాకారులు డప్పు వాయిద్యాలతో డోలు చప్పులతో స్వాగతం పలికారు అనంతరం యశస్విని రెడ్డి ఎడ్ల బండి ఎక్కి గుడి చుట్టూ ప్రదక్షిణ చేశారు. గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను స్వాగతించి మల్లన్న దర్శనం కల్పించారు. యశస్విని రెడ్డి మాట్లాడుతూ జాతర చాలా బాగా ఉందని దీనిని అభివృద్ధి పరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ చిన్నాల కిషన్ యాదవ్ సూతారి యాదగిరి మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి రాజేంద్రప్రసాద్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఊగా మునీత గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు గడ్డం సుధాకర్, భాష బోయిన నాగరాజు అబ్బోజు సేనాపతి ఆలయ పూజారి నరంశెట్టి కొమురయ్య సత్యనారాయణ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం

## నిందితుడిపై చర్యకు కెటిఆర్ డిమాండ్

**హైదరాబాద్,**

నగర శివారులోని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. ఎల్లమ్మబండ మెయిన్ రోడ్డులోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. మహవీర్ కాలనీకి చెందిన గోవింద్ అనే వ్యక్తి మద్యం మత్తులో మంగళవారం ఉదయం అల్విన్ కాలనీ చౌరస్తాకు వచ్చాడు. అక్కడే ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కింద పడేశాడు. అనంతరం ఓ రాయితో విగ్రహాన్ని ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పెట్రోలింగ్ పోలీసులు గోవింద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ ఘటనను స్థానికులు వీడియో తీయగా కాసేపటికే అది వైరల్‌గా మారింది. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ధ్వంసం చేసిన ఘటనను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణ సమాజం ఎంతగానే గౌరవించే వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర డీజీపీ రవి గుప్తాను ట్విట్టర్ ద్వారా డిమాండ్ చేశారు.

# విరాట్ కోహ్లికి అయోధ్య ట్రస్ట్ ఆహ్వానం

అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం దగ్గరవుతున్న కొద్దీ సెలబ్రెటీలకు వరుస ఆహ్వానాలు అందుతున్నాయి. ఇండియన్ క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లికి తాజాగా అయోధ్య నుంచి ఆహ్వానం వచ్చింది. ఈనెల 22న జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి రావాల్సిందిగా విరాట్ కోహ్లీ, అనుష్క శర్మకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆహ్వాన పత్రిక అందజేసింది. దేశవ్యాప్తంగా 1100 మంది అతిథులు అయోధ్య ఈవెంట్‌లో పాల్గొంటున్నారు. మాజీ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనికి ఇటీవల అయోధ్య నుంచి ఆహ్వానాలు అందాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 22న జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గోనున్నారు. శ్రీరామజన్మభూమి కాంప్లెక్స్‌లోని కుబేర్ నవరత్న తిలను దర్శించడంతో పాటు, జటాయువు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు.

# కేంద్రమంత్రి వర్మని కలిసిన పాగర్తి సుధాకర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కేంద్ర సహాకార మంత్రి బి ఏల్ వర్మ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సంధర్బంగా బిజేపి పార్టీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యధర్శి పాగర్తి సుధాకర్ కేంద్ర మంత్రి ని మర్యాధ పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సత్కరించారు.



# కాంగ్రెస్ కోసం నిబద్ధతతో పనిచేస్తా

## ఎక్స్ వేదికగా షర్మిల వెల్లడి

## బాధ్యతలు అప్పగించినందుకు పెద్దలకు కృతజ్ఞతలు

రాష్ట్రంలోని పార్టీ నాయకుల అనుభవాలు, నైపుణ్యాలతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలనుకుంటున్నాను.. అంటూ వైఎస్ షర్మిల ఎక్స్ లో పేర్కొన్నారు. కాగా.. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా షర్మిల నియామకం వైఎస్సార్సీపీపై జీరో ప్రభావం మాత్రమే చూపగలదంటూ వైసీపీ నేత మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఎందరో ముఖ్యమంత్రుల తమ్ముళ్ళూ, చె÷-లలెల్లు చాలా సార్లు రాజకీయాల్లోకి వచ్చారు.. కానీ ఎవరూ ముఖ్యమంత్రులు కాలేదన్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేసే వాళ్ళు ఎవరూలేరన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎవరికైనా ఇవ్వడానికి ఆ పార్టీ సిద్ధంగా ఉందంటూ మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. పీపీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల




**హైదరాబాద్, అక్షిత బ్యూరో:**

ఎపి పిసిసి చీఫ్‌గా నియామకం తర్వాత షర్మిల మొదటిసారి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా స్పందించారు. తనను అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ షర్మిల.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు, పునర్నిర్మించడానికి నమ్మకంగా పని చేస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ పార్టీ ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ సైనికుడితో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని.. మద్దతు కూడా కోరుతున్నానంటూ పేర్కొన్నారు. గిడుగు రుద్రరాజు సహా.. నియామకం పట్ల మల్లు రవి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. షర్మిలను ఏపీసీసీ అధ్యక్షులుగా నియమించచడం హర్షణీయం.. షర్మిల నియామకం చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మల్లు రవి ప్రకటనలో తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలిగా షర్మిల రాజకీయాలలో రాణించాలని ఆకాంక్షించారు.. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విధంగానే రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందంటూ మల్లు రవి అభిప్రాయపడ్డారు.

# నాసిన్ కేంద్రాన్ని ప్రారంభించిన మోడీ

### బెంగుళూరుకు సమీపంలోని అనంతలో ఏర్పాటు

### అయోధ్యతో దేశం రామమయంగా మారిందని వ్యాఖ్య

### రాముడు సుపరిపాలనకు ప్రతీక అన్న మోడీ

**అనంతపురం అక్షిత బ్యూరో:**

నేషనల్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, నార్కోటిక్స్ అకాడమీ (నాసిన్)ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో 44వ జాతీయ రహదారికి ఆనుకుని 503 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ శిక్షణ కేంద్రాన్ని రూ.541 కోట్లతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం జగన్, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బెంగళూరు ఎయిర్ పోర్టు నుంచి ఈ అకాడమీకి గంట సేపట్లో చేరుకునేంత దూరం ఉంటుంది. ఐఏఎస్‌లకు ముస్సోరి, ఐపీఎస్‌లకు హైదరాబాద్ లో శిక్షణ ఇచ్చే తరహాలోనే ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్)కు ఎంపికైన వారికి ఈ నాసిన్ లోనే ట్రైనింగ్ ఇస్తారు. నాసిన్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ నిర్మాణానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి జరుగుతున్న సన్నాహకాల మధ్య, దేశమంతా ఇప్పుడు రామమయం అయిపోయిందని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మహాత్మా గాంధీ కూడా రామరాజ్యం గురించి మాట్లాడేవారని గుర్తు చేశారు. రామ్‌లల్లా దీక్షకు ముందు 11 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. రాముడి జీవిత పరిధి, అతని స్ఫూర్తి, విశ్వాసం భక్తి పరిధిని మించినవన్నారు. రాముడు సాంఘిక జీవితంలో సుపరిపాలనకు ఒక ప్రతీక అని, అతను యావత్ దేశానికి గొప్ప ప్రేరణగా మారగలడని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వృథా చేయకుండా పనులు పూర్తి చేస్తారనే నమ్మకం ఉందని, ఖర్చు తక్కువగా ఉంటుందని భగవంతుడు భరత్‌తో చెప్పాడన్నారు. గత కొన్నేళ్లుగా, మా ప్రభుత్వం ఖర్చుపై దృష్టి పెట్టిందని తెలిపారు. రామరాజ్యం మన అందరికీ ఆదర్శప్రాయం అన్న మోదీ.. రామరాజ్యం సుపరిపాలన నాలుగు స్తంభాలపై నిలిచిందని తెలిపారు.

# అవంతిపురంలో గోదాదేవి కళ్యాణం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ శరత్ బాబు, అర్చకులు రాధాకృష్ణమాచార్యులు నిర్వహించారు. కార్యక్రమంలో బొప్పన రామకోటేశ్వరరావు, సత్యనారాయణ, రామ్ ప్రసాద్, లింగంపల్లి రవి, శంకర్, ఏడుకొండలు, కృష్ణ, నాగయ్య గ్రామస్తులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ధ్వంసం హేయమైన చర్య..బిసి నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

శేరిలింగంపల్లి ఆల్విన్ కాలనీలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని పగలగొట్టిన సంఘటనపై ఆయన ఆగ్రహం ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరగడం తెలంగాణ సమాజానికి దురదృష్టకరం. జయశంకర్ సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్. తెలంగాణ సమాజమంతా ఎంతగానో గౌరవించుకునే ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా బీసీ సంక్షేమ సంఘం ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలపై బిజెపి కసరత్తు

### ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ నేతలు

**హైదరాబాద్,**

తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. పార్లమెంట్ ఎన్నికలపై అన్ని రాష్ట్రాల నేతలతో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమవుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ వ్యూహంపై చర్చించనున్నారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్ రెడ్డి, బంగారు శృతి , కాసం వెంకటేశ్వర్లు, ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు హాజరుకానున్నారు. తెలంగాణలోని 17 పార్లమెంటు నియోజకవర్గాలను 3 లేదా 4 పార్లమెంటులను కలిపి ఒక క్లస్టర్‌గా బీజేపీ ఏర్పాటు చేసింది. క్లస్టర్‌లకు ప్రేమేందర్ రెడ్డి, బంగారు శృతి , ఎమ్మెల్యే ధర్మారావు ఇన్చార్జిలుగా ఉన్నారు.

# హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్

## దావోస్ వేదికగా ఏర్పాటుకు సెఇం సమక్షంలో ఒప్పందం బయో ఏషియా-2024 సదస్సులో ఫిబ్రవరి 28న ప్రారంభం




**హైదరాబాద్,** అక్షిత న్యూస్ :

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో తెలంగాణకు అరుదైన అవకాశం దక్కింది. ప్రపంచ ఆర్థిక సదస్సు ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ఒప్పందం చేసుకున్నారు. బయో ఏషియా-2024 సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28న ఈ సెంటర్ ప్రారంభం కానుంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే స్టేట్ హెల్త్ టెక్ ల్యాండ్ స్కేప్ సాంకేతిక ఆధారిత కార్యక్రమం రూపుదిద్దుకోనుంది. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే ప్రతినిధి బృందంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి టీమ్ చర్చలు జరిపింది. అనంతరం హైదరాబాద్ లో ప్రారంభించడంపై సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో టెక్నాలజీ కలయికతో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తెలంగాణకు విశిష్ట సహకారం అందించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విశాల దృక్పథం, నిర్దేశించుకున్న లక్ష్యాలన్నీ తెలంగాణ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయని, అందుకే రెండింటి మధ్య అద్భుతమైన సమన్వయం కుదిరిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జీవన విధానాలు, జీవన నాణ్యత ప్రమాణాలు మెరుగుపరిస్తే ప్రజల జీవితాలు బాగుపడుతాయనే ఆలోచనల సారూప్యతకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రపంచ స్థాయిలో పని చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 4 కోట్ల మంది ప్రజలపై దృష్టి కేంద్రీకరిస్తోందన్నారు. ఇరువురి భాగస్వామ్యంతో ప్రజల ఆరోగ్యం, సాంకేతికత, మంచి జీవితం అందించాలనే లక్ష్యాలను వేగంగా అందుకోవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ విధానాలను సరికొత్తగా పునర్నిర్వించే ఆలోచనలు ఉన్నాయని.. చిన్న పట్టణాలు, గ్రామాలకు ఈ సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హెల్త్ టెక్‌హబ్‌గా తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చటంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ సేవలను అందించే సంకల్పంతో పని చేస్తుందని పేర్కొన్నారు. హెల్త్ టెక్, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తుకు నాయకత్వం వహించేందుకు సరిపడేన్ని అవకాశాలెన్నో భారతదేశానికి ఉన్నాయని, అందులో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సెంటర్ ఫర్ హెల్త్ అండ్ హెల్త్‌కేర్ హెడ్, ఎగ్జ్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ శ్యామ్ బిషెన్ అన్నారు. ప్రపంచంలోనే మొదటి ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా ఏర్పాటుతో తెలంగాణ మరింత కీలకంగా మారనుంద న్నారు. ప్రభుత్వ రంగంతో పాటు స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ మధ్య సమన్వయ సహకారం కుదర్చటంతో పాటు ఆరోగ్య సంరక్షణ విభాగంలో ఉద్యోగాల కల్పనకు మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ఫోరమ్ అత్యంత ప్రాధాన్యంగా ఎంచుకున్న డిజిటల్ హెల్త్‌కేర్ ట్రాన్స్ఫర్మేషన్ లక్ష్యం నెరవేరుతుందనే విశ్వాసముంచారు. దీంతో రోగులకు మెరుగైన సేవలు అందించడం, అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణలో సాంకేతిక విధానాలకు చొరవ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో ఈ కేంద్రం ప్రారంభమవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రభావాన్ని మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందజేస్తుందని అని డాక్టర్ శ్యామ్ బిషెన్ హర్షం వ్యక్తం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ నెట్‌వర్క్ అయిదు ఖండాలలో విస్తరించింది. తెలంగాణ సెంటర్.. ప్రపంచంలో 19వది. హెల్త్‌కేర్ మరియు లైఫ్ సైన్సెస్ నేపథ్యంతో ఉన్నమొదటి కేంద్రం హైదరాబాద్లోనే ప్రారంభమవనుంది. ఆసియాలోనే తెలంగాణ ప్రముఖ లైఫ్ సైన్సెస్ హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారు. దీనికి స్వయం ప్రతిపత్తి ఉంటుంది. ఇది లాభాపేక్ష లేని సంస్థ. ఆరోగ్య సంరక్షణ మరియు లైఫ్ సైన్సెస్ కోసం పాలసీ, పాలనపై నాయకత్వం వహిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఇంక్యుబేటర్ల ద్వారా రాబోయే 5 సంవత్సరా లలో 20,000 స్టార్టప్‌లపై ప్రభావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో దాదాపు సగం మంది ఉద్యోగులు ఫార్మా, మెడ్‌టెక్ మరియు బయో టెక్నాలజీ రంగాలలో పని చేస్తున్నారు. హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ అ4ఎఖీ ప్రారంభంతో మరిన్ని ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయి. ఆరోగ్య సంరక్షణలో కొత్త సాంకేతిక విధానాలు అందుబాటులోకి వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది.



# నిరుపేద కుటుంబానికి అండగా

## -27.వార్డు కౌన్సిలర్ శంకర్ చౌహన్ నాయక్...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది దుండిగల్ తండా టు 27వ వార్డు కౌన్సిలర్.శంకర్ చౌన్ నాయక్ మంగళవారంఇటీవల గడ్డపోతారం పారిశ్రామిక వాడాలోని అనుపం కంపెనీ ప్రహరీలోని నీటి గుంటలో పడి. పాండు నాయక్. చనిపోయాడని వార్త తెలుసుకున్న దుందిగల్ పురపాలక 27వ వార్డు తాండా టూ. కీ చెందిన అంగోత్ పాండు నాయక్.అతని వయసు 30 సంవత్సరాలు.ఐతే గుంట ఒక ప్రైవేట్ కంపెనీ.ది కావడంతో ఆ కంపెనీ యజమాన్యం తో 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ గడ్డ పోతారం సర్పంచ్ కుమారుడు సాయి భరత్ మాట్లాడి పాండునాయక్ కుటుంబానికి ఆదుకోవాలని చెప్పడంతో ఆ కంపెనీ. యజమాన్యం ఆర్థిక.సహాయం.50 వేల రూపాయలు పాండు నాయక్ కుటుంబానికి. కౌన్సిలర్. కార్యాలయం లొ పాండు నాయక్ కుటుంబ సభ్యుల సమక్షంలో పాండు తల్లి సక్రిబా యి చేతికి అందజేశారు..బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీంద్ర నాయక్. తదితరులు.పాల్గొన్నారు..

# మిర్యాలగూడపై రాప్ పాటను విడుదల చేసిన ఎమ్మెల్యే బిఎల్ ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ యువ రాప్ సింగర్ కార్తిక్ మిర్యాలగూడ పై పాడిన మిర్యాలగూడ రాప్ పాటని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ గొప్పతనాన్ని వర్ణిస్తూ ఇలాంటి పాటను రాసి పాడినందుకు కార్తిక్ వారి బృందాన్ని అభినందించారు. ఇలాంటి ప్రతిభ కలిగిన యువకులు, కళాకారులు ముందుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్రికెట్ విజేత చీకుపల్లి. రన్నర్ గా కొంగల.



**వాజేడుఅక్షిత న్యూస్**

ములుగు జిల్లా వా జే డు మండలం లో చీకు పల్లి గ్రామం లో నిర్వహించి న శ్రీ సీతారామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఓర హోరిగా సాగిన ఈ మ్యాచ్ లో చివరకు చీకుపల్లి జట్టు విజే త గా నిలిచింది . ముందుగా బ్యాటింగ్ చేసిన కొంగల జట్టు నిర్ణీత 12 ఓవర్ల కు 67 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన చీకుపల్లి జట్టు ఇంకా నాలుగు బంతులు మిగిలి ఉండగా నే విజయం సాధించింది. విజే త గా నిలిచి న చీకుపల్లి జట్టుకు శిల్డ్ తో పాటు 25,116 లు ప్రైజు మని ని ఉపాధ్యాయులు శ్రీను, బిక్షపతి, సంతోష్, జయరాం, జయేందర్, జయ బాబు, కలసి అందజేశారు. రన్నర్ ఆఫ్ గా నిలిచినా కొంగల జట్టు కు 15,116 లు ప్రైజు మ నితో పాటు శిల్డు ను శ్రీ బోదే బోయిన. బో ర్రయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు బోదే బోయిన , శ్రీనివాసరావు అంద చేశారు . వీటి తో పాటు మ్యాన్ ఆఫ్ ద మ్యా చ్ , మ్యాన్ ఆఫ్ ద సిరీస్ ను చీకుపల్లి ప్లేయర్ వెంకటేష్ కు అందజేశారు .ఈ టోర్నమెంట్ లో వివిధ స్థాయిలో ఉత్తమ ఆటను కనబరిచిన క్రీడా కారులకు వ్యక్తిగత బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు , మేనేజ్మెంట్ వారు, క్రీడ అభిమానులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు.ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పదకొండు గంటలకు నేలకొండపల్లి మండలంలోని బోదులబండ నేలకొండపల్లి గ్రామాల్లో మధ్యాహ్నం పన్నెండు గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో ఒంటిగంటకు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు పాతర్లపాడు జింకలగూడెం



గ్రామాల్లో మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో మూడున్నర గంటలకు ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# నకిరేకంటి నర్సింహ్మాకు సిపియం ఘన నివాళి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

వెల్లంకి గ్రామంలో సిపియం సానుభూతిపరుడు నకిరేకంటి నర్సింహ్మా మృతి చెందగా సిపియం మండల కమిటి ఆద్వర్యంలో పులమాల వేసి వేసి జోహార్లు అర్పించడం జరిగింది. సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మృతి చెందిన నర్సింహా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వనం ఉపేందర్,మాజీ సర్పంచ్ కూరేళ్ళ నర్సింహచారి,యంపిటిసి ఎర్రోళ్ళ లక్ష్మమ్మ,గొరిగె సోములు,శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్,ఎర్రోళ్ళ నర్సింహ,కర్రె బాలయ్య,ఆవనగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిగూడెంలో ముగ్గుల పోటీలు

**వేములపల్లి అక్షిత ప్రతినిధి:**

సంక్రాంతిపర్వదినాన్నిపురస్కరించుకొనిమండలంలోనితిమ్మా రెడ్డి గూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలోముగ్గులు, కబడ్డీ, క్రికెట్, క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు, క్రీడా పోటీలను గ్రామపంచాయితీ సర్పంచ్ దేశిరెడ్డి లక్ష్మీఈశ్వర్ రెడ్డిప్రారంభించగాముఖ్యఅతిథిగా వేములపల్లి ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనిశశిధర్ రెడ్డి లు పాల్గొని విజేతలకు బహుమతులుఅందజేశారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గులు సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతికలుగానిలుస్తా యని, క్రీడలపోటీలతోగ్రామీణ యువతనడుమ ఐక్యమత్యం తో పాటు స్నేహభావం పెంపొందించడానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడోత్సవాలలో ముగ్గులపోటీల బహుమతి దాతలుగా సర్పంచ్ దేశిరెడ్డి లక్ష్మీఈశ్వర్ రెడ్డి, కన్సోలేషన్ బహుమతులు, మేకల కోటమ్మ వాసుదేవరెడ్డి లు అందించారు, క్రికెట్ పోటీలకు బహుమతి దాతలుగా మొదటి బహుమతి గరాస యూత్ రూ.6016, లు రెండో బహుమతి దేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూ.5016, మూడో బహుమతి శ్రీకృష్ణ యూత్ రూ.3016లు , క్రికెట్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ .1016లు వల్లపుదాసు వెంకటమ్మలు అందించారు. ఈ కార్యక్రమంలో గణేష్, రాజు,మేకల దామోదర్ రెడ్డి, తండు కోటేష్, వల్లపు దాసు వెంకన్న, పుట్టల సందీప్, కత్తుల పున్నయ్య, జడ వెంకటేశ్వర్లు, చిర్ర పెద్ద మారయ్య, గోవర్ధన్ చంటి,శ్రీకాంత్, లతోపాటు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, తండు నాగేష్ ,నాని,శివ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

